ఆంధ్ర సచిత్ర వారపత్రిక

13-6-80
90 పైసలు



కాంటినెంటల్ ఎక్స్‌పోర్ట్ వెరైటీ


పదేళ్ళు యూరప్‌కు ఎగుమతి అయింది.

ఆరు ప్రత్యేకమైన లక్షణాలు గల ఒకే ఒక మిషను!

ఉషా కాంటినెంటల్ ఎక్స్‌పోర్ట్ వెరైటీ
మలుపుగా డార్నింగ్, ఎంబ్రాయిడరీ, అప్లికేంటుగాను పేక్-ఓ-మేటిక్,
డ్రాప్-ఫీడ్ సౌకర్యంబు గల మిషను.
తేలికగా, త్వరితంగా ఉపయోగించుకోవడానికి వీలుగా ఓపెన్ బిన్
షటిల్ రేస్
రెండు ఆకర్షణీయమైన రంగులలో లభిస్తుంది.
అన్ని కీలక భాగాలు ఫోర్జ్‌డు ఉక్కుతో తయారయ్యాయి.
బాబిన్‌ని తేలికగా బయటకు తీసేందుకు వీలైన
రకం స్లైడ్ ప్లేట్.
అయిదేళ్ళ గ్యారెంటీ.
ఆసియాలోని అతి పెద్దవాటిలో ఒకటైన
సమగ్ర కర్మాగారంలో ఉత్పత్తి అయింది.
భారత దేశమంతటా వున్న డీలర్ల
ద్వారా సర్వీసింగ్

తేలిక వాయిదాల
పద్ధతిపైన కూడా లభిస్తుంది.







ఉషా

అద్భుతమైన నాణ్యతకు ప్రతీక

లోకపోకడ * ఊరిమెన్







ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 13-6-'80
రవుద్రినామ సం. నిజ జ్యేష్ఠ శు పాడ్యమి
సంపుటము 73 సంచిక 42
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్ట్‌లో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక





Amulspray
MILK FOOD FOR BABIES





Bal-amul
cereal with milk
BABY'S FIRST SOLID FOOD FOR
BRAIN AND BODY GROWTH

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ ఇతర రచనలూ పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా నిష్కర్షగా వ్రాయాలి— హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగానీ, ఇతర రచనలుగానీ త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ అంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనలు పంపిన వెంటనే కాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం విచారించడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు కాని— తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివరంగా వ్రాయకుంటే, వాటి గురించి పరిశీలించడం కష్టం.


★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ అంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలకు గాను పంపిన కార్టూన్లు కవరుపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్లు అందిన తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పడ్డ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు తపాలాలో పోయే ప్రమాదం ఉంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.



ముఖచిత్రం

16.5.80 నాటి దీన ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక చాలాబాగుంది. 'స్వయంవరం' ముగింపు మేము వూహించినరీతిలోనే సాగింది. ఆఖరున సంభాషణలు తక్కువచేసి త్వరగా ముగించేసారు. ఆఖరులో సన్నా స్వరూపరాణిగురించి రాయక పోవడం విచారకరం. ఆ పాత్ర ముగింపు రచయిత దృష్టిలో ఎలా ఉందో తెలియజేయలేదు. ఈ వారం కాటూరిగారి కార్టూన్ మమ్మల్ని ఆకట్టుకుంది. గీత స్టైల్ పత్రికకే అందాన్నిచ్చింది.

టి. ఎస్. భారతి, పి. సుధారాణి [తిరుపతి]

* * *

2.5.80 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక "బంజారాభార్గవి" ముఖచిత్రం చాలా నయనానందకరంగా ఉండి మా అభిమాన పత్రికకు కొత్త వెలుగు నిచ్చింది. "సమాజానికో సందేశం, ఆడది కోరుకొనేది" కథలు వెరైటీగా ఉండి, పాఠకుల మనస్సులను ఆకట్టుకొన్నవి. "కారప్పాన్లు" ఎక్కువగా వున్నా, నవలానున్ని 'స్వయంవరం' వైవుపోయింది. "కాంచనగంగ" సీరియల్ కొద్దిగా బోరు కొట్టింది.

వి. అబ్దుల్ ఆరిఫ్, శ్రీదేవి, జయా, జక్కియా [ఆదోని]

సెన్సార్

ఇక్కడిసెన్సార్‌వాళ్లు [సౌదీ అరేబియా] జ్యోతి లక్ష్మి, ప్రభ, విజయకళ చిత్రాలకు కొద్ది కొద్దిగా ఇంకు రాసి పద్మాఖన్నా చిత్రాన్ని మొత్తానికి చూడకుండా పూర్తిగా రంగు ఇంకుతో పులిమివేసారు. క్రింద పద్మాఖన్నా అని మాత్రం ఉన్నది [2.5.80] స్వయంవరం సీరియల్ బాగుగానే వున్నది.

ఇంగ జాన్ విక్టర్, సాల్మన్, విజయకుమార్, రావ్ [సౌదీ అరేబియా]

కథలు

ఈవారం కథలు బావున్నాయనే చెప్పాలి. కానీ... 'భూతం' కథ అసంతృప్తిగా, అసంపూర్ణంగా ఉంది. రచయిత్రిగారు కథను ఇంకా కొంచెం పొడిగించి ఉంటే ఇంకెంతో బాగుండేది. మూఢ నమ్మకాలను విస్మరించే ఇలాంటి కథలు ఈనాటి సమాజానికి ఎంతో అవసరము.

కాంబాపురం ఉపేందర్‌రెడ్డి, పోలిపెట్టి కుమారి రాజా, కల్పన, భ్రమరాంబ, పొట్లకార్మన్, చెన్నయ్య, అడివప్ప, మానెప్ప, ఇంద్రసేనారెడ్డి, పెంటయ్య, కిషన్ [జనగామ]

21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది– డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

అప్పుడు ముందుకంటే ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; అది మిరమిట్లు తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి	
	క్రొత్త గ్రాహకులు
డెట్ బిళ్ల	21,00,000
రెండవ ఉత్తమ బిళ్ల	14,00,000
మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు	
మూలం: రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్ట్: జనవరి-డిసెంబర్, 1979 వాడకపు ఆధారం: 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి	

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడడం మొదలెట్టారు
మరి మీరు ?



డెట్ బిళ్ల

వాడండి
తెలుపును పొందండి



సూర్యోదయమైంది. బంగారు రశ్మి విస్తరించు కుంటూంది. రాత్రి పడ్డ మంచుకు, తడిసిన పెరట్లోని బాదంచెట్టు ఆకులు, కాంతిని ప్రతిఫలిస్తున్నాయి.

ప్రక్కనే పొలంలోని లేగదూడ ఆ వెలుగుకి ఉత్సాహంగా మేల్కొంది. తల్లిని చేరబోయింది గాని కట్టు తాడు అడ్డొచ్చింది.

'అం బా' అని దీనంగా ప్రేమగా పిల్చింది పెద్దాపు. ఆ పిలిచే పక్కపైన కదిలిన విమలమ్మ, ఆ పిలుపుకు కళ్ళు తెరచి కిటికీలో నుండి జాలువారిన సూర్య కిరణాల్ని చూసి నమస్కరించి, ప్రక్కన నిద్రపోతున్న భర్త గోపాలాన్ని చూసి లేచింది.

పది నిముషాల తరువాత పని మనిషి పూర్తా వచ్చి వాకిలి తుడిచి, పేడ నీళ్ళు జల్లి, చక్కగా ముగ్గు పెట్టింది. ఈలోగా విమలమ్మ తన కాలకృత్యాల్ని పూర్తి చేసుకుని, దేముడి ముందు దీపం వెలిగించి, పెరట్లో పూసిన మందార పువ్వుల్ని రెండు కోసి దేముడిపైన పెట్టింది. కాఫీకి నీళ్ళు పొయ్యిమీద పెట్టి 'భర్తను, కొడుకు భాస్కర్ని, కూతురు కోమలిని లేపింది. భర్త గోపాలం మొదటి పిలుపుకే లేచి పోయేడు. కాని పిల్లలు ఆగాదు నిముషాల తరువాత వచ్చి చూస్తే, అటు పిండి ఇటు తిరిగి పడుకున్నారు. దగ్గరగా వెళ్ళి లేపేసరికి "అప్పుడే తెల్లవారి పోయిందేమిటి" అని గొణుక్కుంటూ లేచారు.

పనిమనిషి ఇల్లంతా శుభ్రంగా తుడిచే సరికి—

విమలమ్మ భర్తకు, పిల్లలకు కాఫీలిచ్చి తను త్రాగి, కూరలు తరగడానికి ఉపక్రమించింది. పిల్లలు అటే పక్కా వేసుకుని దుకుపోయేరు గదిలోకి. గోపాలం పేటింటో

కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు. అతని ఆలోచనలకు పరిసమాప్తి పూర్ణ గిన్నెల చప్పుడు అడ్డు వేస్తూంది.

"ఏమండీ- ఏమిటి సంగతి ?"

"విమలా! ఇవాళ మా డైరెక్టర్ల మీటింగుంది. మా అకౌంటెంట్లు నుండి ఒకర్ని చీఫ్ అకౌంటెంటుగా యెన్నుకుంటారు? నా ఛాన్సెలాగుందోనని ఆలోచన"

"అయితే నిన్ననే చెప్పలేదేమండీ? పొద్దున్న పూజలో ఆ దేవిని ఈ అదృష్టాన్ని కలిగించమని కోరుకుని వుందును"

"దానికేం, ఇప్పుడు మరో పువ్వు వేసి ప్రార్థించు."

"తప్పకుండా మీకా ఉద్యోగం వస్తుందండి. ఆ దేవి కరుణ మా మీద ఎప్పుడూ ఉందండి. ప్రమోషను వస్తే మీకు జీతం ఎంత ఎక్కువవుతుందండీ?"

"మరో నూరురూపాయలు కలుస్తుంది. రిటైరయ్యేలోగా వెయ్యి రూపాయల జీతం వరకు వెళ్ళొచ్చు. నాది మరి కో-ఆపరేటివ్ బాంకుకదా- అందుకే అంతవరకే! కాదు విమలా! నేను చీఫ్ అకౌంటెంటునైతే వచ్చే యేడు ఈ పెంకులు తీసేసి డాబా వేస్తాను. ఎలాగుంది మన ప్లాను?"

"బాగానే ఉంది. అన్నట్టు రేపు మన కోమలి పుట్టిన దినం. సాయంత్రం వచ్చేటప్పుడు కొత్త బట్టలు కొని తెండి."

"అలాగే- ఇంకేమిటి నీకోర్కె- చెప్పు" అని విమలమ్మవైపు జరిగేడు.

"సరిలెండి- ముందు స్నానానికి లేవండి" నవ్వుతో తొందర పెట్టింది.

పిల్లల్ని ముస్తాబుచేసి, భోజనం పెట్టి భర్తను ఆఫీసుకు, పిల్లల్ని స్కూలుకు పంపింది విమలమ్మ. వాళ్ళు వెళ్తుంటే గుమ్మం దగ్గర నిల్చుని గర్వంగా చూస్తూ తృప్తిగా నిట్టూర్చింది. ఆనాటికి కొడుకు భాస్కర్‌కి పదిహేను సంవత్సరాల వయస్సు- స్కూల్ ఫైనల్ చదువుతున్నాడు. కూతురు కోమలికి పది సంవత్సరాలు- ఆరో క్లాసు చదువుతూంది. ఇద్దరు పిల్లలు ఆరోగ్యంగా, బొద్దుగా, అందంగా ఉన్నారు. భాస్కర్ కన్నా చురుకైన స్వభావం కోమలిది. ఇద్దర్నీ తల్లికి రెండు కళ్ళు.

ఆ సాయంత్రం ఏడుగంటలకు గోపాలం ఆనందోత్సాహాలతో ఇంటికి తిరిగి వచ్చేడు. రాగానే చేతిలోని పాకెట్లను మంచం మీద పడేసి 'విమలా!' అని కేక వేసేడు. ఆతురతగా వచ్చిన విమలమ్మను గాఢంగా కౌగలించుకున్నాడు. విమలమ్మ చాల సిగ్గుపడిపోయింది. అప్పుడే వచ్చిన భాస్కర్ ఈ దృశ్యాన్ని చూసి సిగ్గుపడి పక్కకు తప్పుకున్నాడు!

"ఏమిటండీ! మీ చిన్నతనం మరీ ఎక్కువై పోతూంది- ఏమయింది?"

"నువ్వివాళ ఎంత అందంగా ఉన్నావో తెలుసా?"

"మీ పొగడ్తలు తరువాతగానీ, అసలు సంగతి చెప్పండి ?"

"నాకు ప్రమోషను వచ్చిందోయ్- చీఫ్ అకౌంటెంటు నయ్యేను."

"చాల సంతోషకరమైన వార్త చెప్పేరు నాకు తెల్సు ఇదంతా ఆ దేవి కటాక్షమే."

"అంటే ఇందులో నా ప్రయోజకత్వమేమి లేదంటావు ?"

"అంతేనండి- భగవంతుని కటాక్షం తరువాతే మన ప్రయోజకత్వం."

"సరే- నీమాటేకానీ. ఇదిగో విమలా! నీకి జరీచీర తెచ్చేను- బాగుందా?"

విమల ఆనందంతో చీరను మడత విప్పి భుజం మీద వేసుకుని అద్దంలో మరీ చూసుకుని 'బాగుందండీ' అంది.

"మరి నా బహుమతి ?" పెంకిగా కళ్ళలోకి చూస్తూ అడిగేడు గోపాలం.

"నేనెందు కివ్వాలి? నాకు ప్రమోషను రాలేదుగా" చిరునవ్వుతో అంది.

"ఆహా! గడుసుదాని వయ్యేవే!"

"మీ సహవాస మహిమే!" ద్వారం పక్కన నిల్చున్న భాస్కర్‌ని చూపింది.

"రా నాయనా, రా!"

"పిల్లలకి బట్టలు తెచ్చేను - ఇదిగో భాస్కర్! నీకి నిక్కరు, చొక్కా నచ్చిందా?"

బట్టల్ని ఆత్రంగా భాస్కర్ తీసుకున్నాడు- "చాల బాగున్నాయి నాన్నా! మరి చెల్లికో?"

ఇంతలో కోమలి వచ్చింది- "మరి నాకో?"

"నీకు లేకుండానా అమ్మా! ఇదిగో నీ. సిల్కు పరికిణి, సిల్కు జాకెట్టు. రేపే కదమ్మా నీ పుట్టినరోజు, అందుకే ఈ ముచ్చటంతా."

పట్టుపరికిణి చూసుకొని మురిసిపోయింది కోమలి.

2

"అమ్మా! అత్తయ్య వచ్చిందే."

కోమలి కేకకి విమలమ్మ వంటింట్లో నుంచి వసారాలోకి వచ్చింది. ఆడపడుచు కాంతంని ఆదరంగా పలుకరించింది విమలమ్మ. వెనకాతలే రిక్షా వాడికి డబ్బులిచ్చేసి ఇంట్లోకి వచ్చేడు కాంతం భర్త రాఘవరావు.

"చెల్లెమ్మా! కులాసాగా ఉన్నావా?" కోమలిని దగ్గరగా తీసుకుని విమలమ్మను పలుకరించేడు రాఘవరావు.

"బాగానే ఉన్నానన్నయ్యగారు - పిల్లల్ని తీసుకరాలేదేమి ?"

"లేదమ్మా వాళ్ళకి చదువు పోతుందని ఇంటివద్దే వదలివచ్చేం. మా బావగారు ఆఫీసుకు వెళ్ళారనుకుంటా."

"అవునన్నయ్యగారు! సాయంత్రం ఆరుకి వచ్చేస్తారు."

"కాంతం వదినా! స్నానం చేస్తావా, లేక చేసే వచ్చావా ?"

"లేదొదినా! తెల్లవారకట్ల బండికదూ, అలాగే వచ్చేశాం."

"అయితే ఉండండి, వేన్నీళ్ళు పెడ్తా."

"వద్దమ్మా! నాకు వేన్నీళ్ళు అంతగా ఇష్టముండవు. నూతినీళ్ళ స్నానం చేస్తా."

కాంతం ముందుగా స్నానం చేసి వచ్చి విమలమ్మకు సహాయం చేయడానికి వంటింట్లోకి వెళ్ళింది. విమల మాట్లాడుతుందే గాని ఆలోచనలు వేరుగా ఉన్నాయి. ఏ ఉత్తరం లేకుండా హఠాత్తుగా ఆడబిడ్డ కాంతం, ఆమె భర్త వచ్చినందుకు కారణమేమిటో ఊహించలేకపోతోంది.

రాఘవరావు యలమంచిలిలో చిన్న వ్యాపారం చేస్తున్నాడు. కొంత భూమి ఉంది. స్వంత ఇల్లు ఉంది. దర్జా మనిషి. ఆర్జనకన్నా ఖర్చునిక్కువగా చేస్తూంటాడు. పైగా స్త్రీ వ్యామోహం ఉంది. వీటివల్ల ఆర్థిక ఇబ్బందులు అప్పుడప్పుడు కల్గుతుండేవి. కాంతం భర్త ఏం చెప్తే అది చేసే సాధువు. మంచైనా చెడైనా యెదురు చెప్పే స్వభావం కాదామెది. రాఘవరావుకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కొడుకు శేఖర్ పి. యు. సి. చదువుతున్నాడు. చాల తెలివైన వాడు. తరువాతది అమ్మాయి తొమ్మిదో క్లాసు చదువుతూంది. తతిమ్మా ఇద్దరు చిన్నవాళ్ళు. వాళ్ళందరికీ తల్లి దగ్గరకన్నీ నాయనమ్మ దగ్గర చనువెక్కువ.

జీవితగమ్యం

రాఘవరావు భోజనం చేసి మధ్యాహ్నం కునుకుతీసి, సాయంత్రం గోపాలం వచ్చే వరకూ బాగా ముస్తాబై, విలాసంగ సిగరెట్టు కాలుస్తూ కుర్చీలో కూర్చున్నాడు.

"హలో బావగారు! ఎప్పుడు రాక— అంతా కులాసాయేనా?" గోపాలం ఆప్యాయంగా పలుకరించేడు.

"అంతా క్షేమమే. మీ చెల్లెలు వచ్చింది" లోపలినుంచి కాంతం వచ్చింది.

"అలాగా— ఏం కాంతం బాగున్నావమ్మా— పిల్లల్ని తీసుకురాలేదే?"

"అంతా బాగున్నాం. పిల్లలకి చదువు పోతుందని తీసుకురాలేదు."

విమలమ్మ అందరికు కాఫీ తెచ్చిచ్చింది. గోపాలంకు ఒక అన్న బలరాం, ఒక చెల్లెలు కాంతం ఉన్నారు. అన్న రాజాంలో ఉంటాడు. గోపాలంకు చెల్లెలంటే ఎంతో అనురాగం. గోపాలం జాగ్రత్త మనిషి. ఆవు కుర్పుడి నిలబెట్టుకున్నాడు. అతని తండ్రి ఆ ఇంటిని రెండు భాగాలుచేసి గోపాలంకి, బలరాంకి చెరో భాగం ఇచ్చేడు. బలరాం కూతురు పెండ్లికి డబ్బు కావల్సి వచ్చి తన భాగాన్ని అమ్మ జూపితే, గోపాలం ఆ భాగం పైవాళ్ళకు పోనీయకుండా తనే విలువిచ్చి కొనుక్కున్నాడు. మళ్ళీ ఆ రెండు భాగాల్ని కలిపి ఒక ఇంటిగా చేసేడు. అప్పటినుంచి ఆ ఇంటిలో హాయిగా బ్రతుకుతున్నాడు గోపాలం.

సాయంత్రం [illegible] ఆఫీసునుంచి వచ్చేడు గోపాలం, అప్పుడే బావ. అప్పుడు రాఘవరావు తన రాకకు కారణం చెప్పేడు.

"గోపాలం! కొన్ని చిక్కుల్లో పడ్డానోయ్"

"ఏమిటి బావా! ఏమయింది?"

"వ్యాపారం అంత బాగా జరగలేదు. కొన్ని కారణాల వల్ల స్థలం అమ్ముకోవలసి వచ్చింది. వింతకొండలో మంచి ధర రావచ్చని ఒక లారీడు కొన్నాను. ధర రాలేదు సరికదా మరో రెండు మాసాలకు ధరలు పడిపోయేయి. అమ్మకుండా ఉంచుదామంటే సరుకు పురుగులుపట్టి పాడవుతుందని, త్వరగా వచ్చిన దానికే అమ్ముకున్నాను. ఈ సంవత్సరం అదేం మహిమో గాని తలపెట్టిన కార్యం యేదీ సానుకూలం కావటం

లేదు. మూడు నెలల క్రిందట బొంబాయి నుంచి ఎవరో బట్టల ఏజంటు వస్తే చవగ్గా ఉన్నాయని ఓ నాలుగు వేల రూపాయల చీరల్ని తెప్పించేను. విధవ మోసం చేసేడు. అడుగంతా కొట్టు ముక్కలం బట్ట, నాసిరకం. పైగా చూపించిన శాంపిల్స్‌కి, పంపించిన చీరలకి పొత్తే లేదు. తరువాత ఆ ఏజంటు కనుపిస్తే ఒట్టు. అందులో పదిహేను వందలు వస్తు పోయేను. మిగాతా ఆ సరుకు గ్రామాల్లోని బట్టల కొట్లకి అమ్మేసరికి నా తల ప్రాణం తోకకు వచ్చింది."

"బాగుంది. రోజులు బాగుపడేవరకూ కాస్త నిదానిగా ఉండడం మంచిది కాదా?"

"అలాగే అనుకుంటున్నాను, గాని ఏదో ఒక వ్యాపారం చెయ్యాలి కదా. ఊరికే తిని కూర్చోలేను. అందుకే పెద్ద మొత్తాన వ్యాపారం చేయడం మానుకొని, ఇప్పుడున్న అప్పుల్ని తీర్చేసి, ఒక చిన్న ఇంగ్లీషు మందులషాపు పెట్టుకుందామను కుంటున్నాను. దానికి నీ సహాయం కావాలి."

"నేనేం సహాయం చెయ్యగలను బావా — నా సంపాదన అంతంత మాత్రమే."

"అమ్మనమ్మ! అలాగనకు. నువ్వే అడుగు పెట్టి సహాయం చేస్తే ఓ మందుల షాపు పెడ్తాను. మందుల షాపులో నష్టపోవడమన్నది ఉండదు. డబ్బు లేనివాడైనా, చచ్చిపోతున్న వాడైనా సరే అప్పో సప్పో చేసి మందులు కొని తీరవల్సిందే! ఒక సంవత్సరం తిరిగేసరికి నీ డబ్బు వడ్డీతో సహా ఇచ్చేస్తాను."

"ఏం చెప్పను — నా దగ్గరంత డబ్బులేదే. మొందంటే జ్వానానికి వచ్చింది, పిల్లకు రెండు రోజుల్నించి కాస్త జ్వరం, దగ్గుగా ఉంది. అందుకే స్కూలుకు వెళ్ళటంలేదు. దుకాణాలు కట్టేయక ముందే ఆ మందు కొనుక్కొని వెళ్ళాలి — వస్తా బావా."

ఇద్దరూ లేచి పార్కులోంచి బజారు వైపు వెళ్ళేరు. అప్పటికి ఆ సంభాషణ ఆగింది.

నిజానికి బట్టల వ్యాపారంతో ఆ డబ్బంతా పోలేదు. గత సంవత్సరం అనకాపల్లిలో ఓ నాటకం చూసేడు రఘువరావు. అందులోని హీరోయిన్ పద్మారాణి రఘువరావుకి నచ్చింది. మరో నాటకానికి బుక్ చేసే నిమిత్తం ఆ మరునాడు ఆమెను కలుసుకున్నాడు. అమ్మాయికి అందంతో బాటు వినయం, విధేయత ఉట్టిపడుతుంటే ముచ్చటపడి తన కోసమే బుక్ చేసేడు. ఆ రాణికి సినిమాల్లో వేషాలెయ్యాలని పుట్టిన దాది నుండి కోరికగా ఉందట. రఘువరావుకి తన ఊరు నుండి మద్రాసు వెళ్ళి ప్రస్తుతం సినిమా స్టూడియోల్లో పని చేస్తున్న వెంకటస్వామి తెల్సు — హాస్టలులో ఓ వాడు ఇదేమాటను తన రాణితో చెప్పేడు. అంతే — అప్పటి నుండి మద్రాసు తీసుకుని వెళ్ళమని, ఆ దేవదూత వెంకటస్వామి దర్శన భాగ్యం కల్గించమని గారాం చెయ్యడం మొదలెట్టింది.

అర్జంటుగా మద్రాసు వెళ్ళాలంటే, అక్కడ పట్టు బట్టలు అతి చౌకని, నాటిని కొని తెస్తానని ఇంట్లో చెప్పి, రఘువరావు డబ్బు బాగా తీసుకుని అందమైన కాబోయే సినీ నాయకి పద్మారాణిని తీసుకుని మద్రాసు వెళ్ళేడు. అదేమిమాయో గాని మద్రాసులో సినీ ఫీల్డులో కనిపించిన ప్రతి పెద్ద మనిషి సినిమాల్లో వేషాలిప్పించడం చిటికెలో జరిపిస్తానన్నాడే! అలాంటి రకాలైన వ్యక్తుల్ని, వెంకటస్వామి ద్వారా కలిసేరు.

కొందరు హొటలుకు రమ్మంటే కాబోయే పటేమంటే వెళ్ళింది. రాత్రిపూట మాత్రం బాగానే జరిగేగాని ఫలితం లేక పోయింది. జేబులో కింద రూపాయలున్న పెద్దమనిషి ఎవడైనా కింది బజారులోనైనా అల్లాంటి పేపర్లోగాని పకార్లు చేస్తున్నా డంటే వాడు కాబోయే ప్రొడ్యూసర్, డైరెక్టర్ అయి తీరుతాడు. వాడు అందరికీ పిక్చరు తియ్యలేక పోవచ్చుగాని అంత హంగామా చేస్తాడు. అట్లాంటి చాల మందిని కలిసి, వారు తీయబోయే పిక్చర్లో హీరోయిన్‌గా ఊహించుకుని రాణి తెగ సంబరపడి పోయింది. అందరికీ తీయబోయే వాళ్ళను వదిలేసి, తీస్తున్న ప్రొడ్యూసర్లని, డైరెక్టర్లని కలియడం మొదలెట్టేరు రఘువరావు, పద్మారాణి.

పిట్టకొంచెం అప్పలనాయుడు అనే ప్రొడ్యూసరు వెయ్యి రూపాయలు రఘువరావు దగ్గర అప్పు పుచ్చుకుని, తన హాల్లో రాణిని రిహార్సల్సుకని ఓ వారముంచి ఓ చిన్న వేషం ఇచ్చేడు. సరైన ప్రోత్సాహం పొంద దాన ప్రకటనలో ఇవ్వాలని, ఆ అభ్యుదయ నవీన ప్రయోగ దర్శకుడు మార్తాండరావు తన జపలో ఓ వారం రోజులుంచి సర్వస్వ శిక్షణిచ్చేడు. మొట్టమొదట ఆమె పేరును మార్చేసేడు. అప్పటికి పద్మారాణి ముద్దు పేరు — తన అసలు పేరు పోయినా, నాటకాలలో వేషం కట్టినప్పుడు, మొట్టమొదట బుక్ చేసినప్పుడు వేసిన పేరుతో బాటు పేరును పద్మారాణిగా మార్చేడని చెప్పింది.

"ఛీ! ఛీ! అసలు సినిమాకే ఈ పేరు పనికిరాదు. ఈ ఫీల్డులో నాలుగు కాలాల పాటు నిలవాలంటే, పేరు ప్రఖ్యాతుల



రావాలంటే పేరు మొదట జయ ఉండి తీరాల్సిందే. అందుకే నీ పేరు ఈ రాత్రి నుండి జయభాను. అంటే జయాన్ని సాధించమన్న భాను అన్నమాట," అని రెండు గ్లాసుల్లో సురులు సేవించే పానాన్ని పోసి, తమ జగభాను గ్లాసుకు తగిలించి "ఛీర్స్ సక్సెస్ టు యు" అని మార్తాండరావు సరిగ్గా అమావాస్య నాడు అర్ధరాత్రి నామకరణం చేసేడు.

"మరో మాట— నువ్వు కొన్ని ఒళ్ళు తగ్గించుకోవాలి" అని సలహా ఇచ్చేడు.

"దానికేంలెండి— నేనేం ఒళ్ళు దాచుకోడం లేదుగా. ఈ ఊరు తొలిసారి వచ్చే సరికి బొద్దుగా బంతిపువ్వులా గుండ్రందాన్ని. ఈ బెస్సులతో వెళ్ళగా, వెళ్ళగా సగం తగ్గిపోయేను. ఈ చిత్రం పూర్తయ్యేసరికి నాగావే సన్నపడతానన్న ఆశ నాకుందిలెండి. రండి నిద్రొస్తోంది."

జయభాను అలా చిత్రప్రవేశం చేసింది. ఆ తిరుగుళ్ళకు, మధ్య వర్తుల నేతి ఖర్చులకు, పెద్ద మనుషుల విందులకు పోగా రాఘవరావు జేబులో ఆ పూట భోజనానికి, తిరుగు ప్రయాణానికి, రైలు టిక్కెట్టుకి, ఒకపాకెట్టు సిగిరెట్లకు మాత్రమే డబ్బు మిగిలింది. జయభానును సినీఫీల్డుకు, అందులో ఉన్న రావణాసురులకు అప్పజెప్పి రాఘవరావు సురక్షితంగా యింటిముంగిలికి చేరేడు.

3

ఆ రాత్రి భోజనాలయేక కాంతం అన్నయ్యకు యెదురుగా కూర్చుని ఆ విషయాన్నే ఎత్తుకుంది. అతని ప్రక్కనే కూర్చుని విమలమ్మ తమలపాకులకు సున్నం రాసి భర్తకు అందిస్తోంది. రాఘవరావు సిగిరెట్లు తెచ్చుకునేందుకు అలా బజారుకు వెళ్ళాడు.

"అన్నయ్యా! మేము చాల ఇబ్బందుల్లో ఉన్నాం. నువ్వెలాగైనా ఆదుకోకపోతే మా పరువు బజారున పడుతుంది."

"ఏమయిందని అంత గాభరా పడుతున్నావు కాంతం? మా బావగారిలా ఇలా చిక్కుల్లో పడ్డం అలవాటేగా! మునుపు బయట పడ్డట్టు ఇప్పుడు పడతాడులే— నువ్వేం భయపడకు."

"ఆయన కావాలని డబ్బేమి తగలేయరు. కాలం కలిసి రాకపోతే ఆయనేం చేయగలరు

జీవితగమ్యం

చెప్పు. ఆయనంటే మీ కెవ్వరికీ నమ్మకం లేదు— నాకు తెల్సు" అని బాధగా ముఖం ముడుచుకుంది.

"మా మాటటుంచు. భార్యవైన నీకు నమ్మకం ఉందిగా — అదే కావాలి. అసలు సంగతి చెప్పు."

"ఆయన వ్యాపారంలో రోజులు బాగు లేక చాలనష్టపోయేరు. బజారులో చాలాబాకీ పడిపోయేరు. ఓ పది రోజులలోగా ఆ డబ్బు అసామీలకు ఇవ్వకపోతే ఆయన పరువు పోతుంది. మరి బజారులో ఆయనకి 'పరపతుండదు. నువ్వో ఆరువేలు సహాయం చేస్తే మేమీ గండం నుండి బయట పడగలం—లేకపోతే...!" అని చెరగుతో కండ్లు ఒత్తుకుంది.



గవాక్షాలు

గదికి మదికి కూడ గవాక్షాలుంటాయి
గదిలో గడిపేది జీవితం
మదిలో నిలిపేది అనురాగం
గది గవాక్షాలు తెరుస్తే వీస్తుంది
మనసును ఆహ్లాదపరిచే చల్లనిగాలి
మది గవాక్షాలు తెరుచుకుంటే
వెల్లువై వెల్లుబుకుతుంది
అవ్యక్తమైన అనురాగం;
అది జీవించటానికి
ఇది జీవితం రసభరితం చేయటానికి.

— "స్వాప్నన్"



"నాకు సాయం చేసే శక్తి లేక కాదమ్మా—కాని నా దగ్గర మాత్రం డబ్బెక్కడుంది!"

"అలాగనకు అన్నయ్యా! పోనీ నీ బాంకులో ఆయనికి అప్పు ఇప్పించు."

"బంగారం వస్తువులు తనఖా పెడితే గాని బాంకు వాళ్ళు డబ్బివ్వరు."

"అంత బంగారం నా దగ్గరెక్కడిది? నువ్వా బాంకులో పని చేస్తున్నావు కదా. నీకు అప్పివ్వరూ?"

"అలా ఇవ్వరు— నేనూ ఏదైనా తనఖా పెట్టాలి."

ఈలోగా రాఘవరావు విలాసంగా సిగిరెట్టు కాలుస్తూ వచ్చాడు. దగ్గరలో ఉన్న కుర్చీలో కూర్చుంటూ "చూడు బావా, నువ్వు నాకు సహాయం చెయ్యాలనుకుంటే చెయ్యగలవు. ఎలా చెయ్యగలవో నీకు తెలియాలి. మేమేం సలహాలివ్వగలం. నాకు కాళ్ళు చేతులు ఆడకపోతేనే నీదగ్గర కొచ్చేను. ఇదే నిన్ను సహాయం కోరడం మొదటిసారి, ఆఖరుసారి కూడాను. నువ్వు తప్పకుండా సహాయం చేసి మమ్మల్ని ఆదుకుంటావన్న నమ్మకంతో నీ దగ్గరకొచ్చాం, ఇక నీ యిష్టం."

"సరే! నన్ను ఆలోచించుకోనియ్యి."

"అన్నయ్యా! అంత మాటన్నావు, అదే పదివేలు. మా కష్టాలు తీరినట్లే!"

"చూడు బావా— నా కొడుక్కి నీ కూతుర్ని యెలాగు చేసుకుందామనుకుంటున్నాను కదా! అప్పుడిచ్చే కట్నాన్ని ఇప్పుడే అడుగుతున్నాననుకో" అని నవ్వుతూ అన్నాడు.

"అంటే, ఓవేళ నేను డబ్బిస్తే మరి తిరిగి ఇవ్వనంటావు—అంతేనా?"

"అబ్బే, ఏదో పరిహాసానికి అన్నానంతే. వచ్చే సంవత్సరం ఈపాటికి నీ డబ్బు వడ్డీతో సహా ఇచ్చేస్తా."

"అన్నయ్యగారు! మరి మీ పెద్దవాడికి మా కోమలిని చేసుకోరూ?"

"అదేమిటమ్మా—మీరు కట్నమిచ్చినా, ఇవ్వకపోయినా కోమలి మా ఇంటి కోడలై తిరుగుతుందమ్మా" అని రాఘవరావు హామీ ఇచ్చేడు.

ఆ రాత్రి గోపాలం గదిలో పడుకున్నాక భార్యను అడిగేడు— "విమలా— నా చెల్లెలు, బావ డబ్బిస్తేనేగాని మనల్ని వదిలేటట్టు లేరు. ఏం చేయను?"

"మీరు సహాయం చేద్దామన్నా మీ దగ్గర అంత డబ్బుందా అని."

"కొంత ఉంది. నాకు చాలాకాలంగా ఈ ఇంటికి పెంకులు తీసేసి చక్కని డాబా వేయిద్దామని అభిలాష ఉంది. అది ఇంత వరకు తీరని కోరికగానే ఉండి పోయింది. వీలుగో అప్పుడప్పుడు బాంకులో డబ్బు వేస్తూ వెళ్ళగా ఇప్పటికి ఓ అయిదు వేలు జమ చేసేను. ఈ యేడాది మరో వెయ్యి కూడితే, మొత్తం ఆరువేలు పెట్టి పై యేడాదికి డాబా వేయిద్దామనుకున్నాను. ఇప్పుడీ అవాంతరం వచ్చిపడింది."

"మీ బావగారు ఇవ్వాళ, ఏ ఒడుదుడుకులు వస్తా తనే పర్సుకుని పోయేవాడని

మీకు పంటి నొప్పి రావడం, అప్పుడు మీ బామ్మ
లవంగ నూనె వాడి నయం చేయడం గుర్తుందా?
ఈనాడు కూడా మీ దంత వైద్యులు వాడేది దాన్నే!

ఇదిగో కొత్త ప్రామిస్

అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూడిన సాటిలేని టూత్ పేస్ట్




3 బలాసిరా

అరే, చిత్రం! ప్రామిస్‌లాంటి టూత్‌పేస్ట్ ఇంతవరకు లేదెందుకో మరి!

లవంగ నూనెతో కూడిన కొత్త ప్రామిస్ ఏం చేస్తుందో చూడండి:

1. దంత క్షయం నుండి రక్షణకు తోడ్పడుతుంది.



2. నోటిని తాజాగా రూపొందించి దుర్వాసనను అరికడుతుంది.



ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళు, తాజా శ్వాస-
అదే మరి ప్రామిస్ వాగ్దానం.

వృక్షముక పునాది



మావూరు వెళ్ళాలంటే నాకు మహా సరదా. కారణం పుట్టి పెరిగినగడ్డ. అక్కడ నేను తిరగని ప్రదేశం, తెలియని మనుషులు లేరు. వెళ్ళినప్పుడల్లా అమ్మ చేసిపెట్టే పిండివంటలు, మిత్రుడు రాజా యిచ్చే స్నేహ ఆతిథ్యం నన్ను ముగ్ధుణ్ణి చేస్తాయి.

రాజా నాకు మంచి మిత్రుడు. చాలా కాలం ఒకే దగ్గిర చదువుకున్నాం. ఆతను ఆదర్శ భావాలున్న యువకుడేకాదు. అభ్యుదయ రచయిత కూడా! ఆస్తి పాస్తులు పుష్కలంగ వున్న కారణాన- రాని ఉద్యోగం గురించి బెంగ పెట్టుకోకుండా హాయిగా కాలం తిరుపుతున్నాడువాడు ఆ పల్లె పట్టున.

వరినాట్లు వడేటప్పుడు ఒకసారి, కోత అప్పుడు ఒకసారి, కుప్ప నూర్పిళ్ళప్పుడు ఒకసారి— అమ్మ ఉత్తరాలు. రాస్తూంటుంది. నేను వచ్చి నాలుగు రోజులు వుండి పోతూం టూ. పగలల్లా పొలంలో వుండి, చీకటిపడే సమయానికి ఇంటికి వస్తాను. తర్వాత రాజా దగ్గిరికి నేను వెళ్ళటమో, నా దగ్గిరికి వాగు రావటమో జరుగుతుంది ప్రతి రోజూను. ఇద్దరం తీరుబాటుగా కూర్చున్నాక, ఏదో విషయం మీద చర్చ మొదలౌతుంది. విషయం లౌకికం కావచ్చు, రాజకీయం కావచ్చు, లేదా సాహిత్యం కావచ్చు. అలా తెలియకుండానే గడిచిపోతయ్ రోజులు అక్కడ.

అలాగే ఈసారి అమ్మ 'వరి కోతలు మొదలవుతున్నయ్ ఓసారి నువ్వు వచ్చి వెళ్తే బావుంటుంది. వచ్చేటప్పుడు కోడలిని, మనవణ్ణి కూడా తీసుకురా' అని హుకుం జారీ చేసింది. మరి ఆమె మాట పాటించక తప్పుతుందా? నిజానికి నాన్న పోయాక కూడా ఆ కుగ్రామవాసాన్నే పట్టుకు వ్రేలాడే అమ్మను తలుచుకున్నప్పుడల్లా నా మనసు ఏదోలా అవుతుంది. కానీ, అక్కడ ఉండడమే ఆమెకు ఆనందం.

* * *

ఆవేళ సాయంత్రం నేను పొలం నుంచి వచ్చాను. అదే సమయంలో రాజా కూడా ప్రత్యక్షమయ్యాడు మా యింటి దగ్గిర. ఇద్దరికి కాఫీ యిచ్చింది అమ్మ. తీరుబాటుగా వరండాలో కూర్చొని బాతాఖానీ కొట్టడం మొదలు పెట్టాం.

అలా చాలాసేపు గడిచింది బాగ చీకటి పడిందని, అమ్మవచ్చి వరండాలో లైటు వేసింది. "లోపల ఒకటే అల్లరి చేస్తున్నాడు. వీణ్ణి మీ దగ్గిర కూర్చోబెట్టుకోండి" అంటూ చంటాణ్ణి తెచ్చి నావళ్ళో కూలేసి పోయింది నా సతీమణి.

ఇంతలో బయట "అమ్మా, ఓ ముద్ద అన్నం పెట్టు తల్లీ.. పిల్లోడు ఒకటే ఏడుస్తున్నాడు" అంటూ ఓ అడుక్కుతినే అమ్మాయ్ వచ్చింది.

"ఆగమ్మాయ్, తెచ్చి పడేస్తారులేగాని అరవకు" అని కసురుకున్నాడు రాజా.

"అమ్మా, ఓసారిలా బయటికి రా" అని అమ్మని పిలిచి- ఆ అమ్మికో ముద్ద పడెయ్యమన్నాను.

"దీనికా! ఏమ్మాయ్. రోజూ నీకిదొక వుద్యోగమా?" అంది అమ్మ ఆ అమ్మిని చూసి, పూర్వ పరిచయమున్నట్టే.


అయినా చలించకుండా అలాగే నిలబడి వుంది ఆ అమ్మి. చంకలో పిల్లవాడు. మాసిపోయిన ముతక చీర. పసిబిడ్డ దగ్గిర ఒకటి రెండు మాసికలు, ఒంటినిండా దుబ్బులా వుంది. అలాంటి వాళ్ళను చూస్తే— నా మనసుకు బాధ అనిపిస్తుంది.

"పోనీలేగాని- ఓ ముద్ద పెట్టి పంపించమ్మా" అన్నాను.

"పడేస్తానురా— పడెయ్యటానికి పిల్లేమైనా కాటికిగలిపిన అనాథలా? పగలల్లా ఇంటిల్లిపాదీ కూలి పనులకు వెళ్ళి సంపాదిస్తారు. సాయంత్ర మయ్యేసరికి అందరూ తలో బజారూ బయలుదేరుతారు అడుక్కోవటానికి. దేవుడు పెట్టింది కొంతైతే, వీళ్ళు చేసుకునేది కొంత" అంది అమ్మ.

నాకు అర్థమైందప్పుడు... కోస్తా ప్రాంతంలో వరినాట్లప్పుడు, కోతలప్పుడు ఇతర జిల్లాల నుంచి కూలీలు వస్తారు. ఈ అమ్మి ఆ బాపతే నన్నమాట.

వేడి మీ శక్తిని పిండి
పిప్పిచేస్తున్నప్పుడు...




గ్లాక్సోస్-డి తీసుకోండి

ఉత్సాహాన్నిస్తుంది. చల్లదనాన్ని కలిగిస్తుంది
పని సాగేందుకు మీకు తక్షణ శక్తిని ఇస్తుంది.

అలసట కలిగించడంలో వేడిని మించిందిలేదు. అలా వేడి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు శక్తి తరిగిపోతుంది. గ్లాక్సోస్-డి తీసుకుంటే తక్షణమే శక్తివస్తుంది.

పళ్ళరసం, పాలు, టీ, కాఫీ, నీళ్ళు—దేనిలోనైనా సరే గ్లాక్సోస్-డి కలుపుకు తాగండి లేక అలాదేనితో కలపకుండా తీసుకున్నా తీసుకోవచ్చు. మీ కుటుంబం లోని వారందరికీ గ్లాక్సోస్-డి ఇవ్వండి. వారు శక్తిని ఎలా పుంజుకుంటారో చూడండి. పనులైనా సరే, ఆటలైనా సరే బాగా సాగేందుకు తక్షణ శక్తి కోసం గ్లాక్సోస్-డి.

GFP. 5840-TG





గ్లాక్సోస్-డి – మీ కుటుంబంలోనివారందరికీ తక్షణ శక్తి.

చెమటకాయల యొక్క దురద, మంట బాధను మరిచి పోండి.





నైసిల్ పొందండి.
చెమటకాయలను మరువండి.
కేవలం 6 రూపాయల 63 పైసలు.*

*గరిష్ఠ రీటైల్ ధర. స్థానిక పన్నులు అదనం

చెమటకాయల పౌడర్ మాత్రమే మీకు దురదలు, మంటల చికాకుల నుండి అతి శీఘ్రంగా ఉపశమనము నిస్తుంది.
ప్రత్యేకమైన ఔషధీయుక్త నైసిల్ చెమటకాయలను ప్రతి దశలోనూ ఎదుర్కొంటుంది.

1. అధికమైన చెమటను అపుతుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధకారియైన సూక్ష్మ జీవులను నాశనము చేస్తుంది.
4. శరీరమునకు ఉపశమనము నిస్తుంది.

బుధవారంనాటికి తనని విశాఖపట్నం రమ్మని వ్రాసేడు కలికిమూర్తి. ఆరోజు తనకి తెలిసిన ఒక కంపెనీలో ఇంటర్వ్యూ జరుగుతుందనీ, హాజరైతే వెంటనే ఉద్యోగం వచ్చేటట్లు చూస్తాననీ.

అప్పుడే మంగళవారం వచ్చింది

ఇంటర్వ్యూ రేపే—పదిగంటల్లోగా చేరుకోవాలి.

ఉత్తరం శనివారం సరికే అందింది.

విశాఖపట్నం వెళ్లిరావడానికి కనీసం వంద రూపాయిలైనా కావాలి. వందరూపాయిలకోసం నాన్న రెండు మూడు రోజులుగా ఎన్ని గడపలు ఎక్కేరో తను చూస్తూనే ఉన్నాడు.

ఈ పల్లెలో భాగంగా, ఈ పల్లీయుల కష్టసుఖాలతోపాటు స్పందిస్తూ గత ముప్పై ఏళ్లుగా ఈ గ్రామాన్నంటి పెట్టుకున్న తమ కుటుంబానికి ఏమంత గుర్తింపు ఉందని!?

అతికష్టంమీద డబ్బు సంపాదించగలిగేరు నాన్న.

పల్లెల్లో డబ్బుగల కామందులు ఎందరో ఉన్నారు.

వాళ్లకి నిరుపయోగమైన డబ్బుని ఇనప్పెట్టెల్లో అతిభద్రంగా దాచుకుంటున్నారు.

అందులో ఏ కొద్దిపాటి డబ్బో కొన్ని బడుగు జీవితాన్ని నిలబెట్టగలదని తెల్సినా ఏమీ తెలియనట్టు నటిస్తున్నారు. అయినా ఒకరి జీవితాన్ని సరిదిద్దడానికి మరోడు ముందుకెందుకొస్తాడు?

మర్రిచెట్టు నీడలో పల్లెపాదు జీవనం దిద్దుకోదు.

పడగ నీడలో కప్పపిల్ల సేద తీర్చుకోలేదు.

అన్నీ తెలిసినా, ఏదో ఆశ—యాంత్రికమైన జీవితాన్ని నడిపిస్తోంది.

ఆలోచనలు దిగంతాల్లోకి పరుగులు తీస్తుండగా దూరంగా గాలితోపాటు తే వస్తున్న సన్నని ఏడుపుతో ఈ లోకంలోకి వచ్చేడు సత్యం.

చీకటి దట్టమయింది అవనీతలాన.

చుక్కలు తన గుండెల్లో ఆశల్లా మిణుకు మిణుకు మంటున్నాయి. నక్షత్రాల కాంతి దారి చూపలేనట్టే తన ఆశలూ తనని ముందుకి తీసుక పోలేవు.

ఏడుపు క్రమంగా దగ్గరయింది. దూరంగా కొరివి దెయ్యాల్లా కన్పించిన లాంతర్లు చేరువయ్యాయి. వచ్చిన గుంపు తమ ఊరివాళ్లే!

నలుగురు మనుషులు మంచాన్ని మోసుకొచ్చేరు. ఆ మంచంలో మూల్గుతూ, ఉండుండి చుట్టుకుపోతూ నారాయణ. నారాయణ నోట్లోంచి తెల్లని నురగ.

మొహమంతా నీలంగా కమిలిపోయి వికృతంగా కన్పిస్తున్నాడు.

"ఏమయింది రావులూ ?"

"నారాయణకి పురుగు ముట్టుకుంది బాబూ... దండాసి మంత్రం వేసేడు గానీ విషం దిగలేదు. పలాసా తీసికెళ్లి డాక్టరుకి చూపిద్దామని —"

సత్యం నారాయణవైపు జాలిగా చూసేడు. ఈ పల్లెల్లో ఇలాటివి మామూలే!

చుట్ట వెలిగించుకున్నాడు రావులు "బస్సింకా రాలేదా సత్యం బాబూ ?"

"రాలేదు రావులూ... నేనూ బస్సుకోసమే చూస్తున్నాను."

నారాయణ పెళ్లాం ఏడుస్తోంది. ఆమెకి వంతగా మరో ఇద్దరు. ఆ ఏడుపుల్లోంచి, జనం రొదగా మాట్లాడే ఉక్రోషం నుంచి కొద్ది కొద్దిగా అంతా అర్థమయింది సత్యానికి.

కావందు నారాయణని కొబ్బరి తోటకి కంచె కట్టేందుకు పంపేడు సందెవేళ. కంచె కట్టుతుండగా మాయదారి పురుగు ముట్టింది. తిన్నగా దండాసి ఇంటికి వెళ్లేడు నారాయణ. దండాసి మంత్రం వేస్తుండగనే తెలివి తప్పి పడిపోయాడు. కావందుని ఎడ్లబండి అడిగేరు పట్నం తీసికెళ్దామని. కావందు ఒప్పుకోలేదు.

కావందు కూతురు ఆ బండిలోనే మూడు మైళ్ల దూరానున్న రాజపురం హైస్కూలుకి చదువుకోడానికి పోతుంది ప్రతిరోజూ.

"ఆఖరి బస్సు ఎలానూ ఉంగి కదరా, నాలుగడుగులేసేరంటే అరగంటలో పట్నం చేరుకోవచ్చు" ననే ఉచిత సలహా ఇచ్చాడు కావందు. కావందుని శపిస్తున్నారు పేదకూలీలు.

గుంపులో ఉండే ఆవేశం, ఉక్రోషం విడివిడిగా వీళ్లలో శూన్యం.

తెల్లారి అందరూ కావందు కాళ్లకి మొక్కేవాళ్లే. ఈ అందరి జీవితాలు సుడిగాలిలో చిక్కుకున్న గాలిపటాలే. ఆ గాలిపటాల దారపు కొసలు కావందుల ఉంగరాల చేతుల్లో బిగుసు కున్నాయి.

కావందు గానీ దారంకొస విడిచిపెడితే దిక్కుతెలియని ఈ పిచ్చి జీవితాలు ఎటో కొట్టుకుపోతాయి.

సత్యం మనసులో భావ సంఘర్షణ.

మెదడు వేడెక్కిపోయింది ఆలోచనా పరంపరతో.

సంఘర్షణకి, వాస్తవానికి రాజీ కుదరదు.

కాలంతోపాటు కొన్ని బ్రతుకులు సాగిపోతుంటాయి ఏ అర్థమూలేకనే. వాళ్లతోపాటు తనూ బస్సుకోసం ఎదురు చూస్తున్నాడు.

* * *

మరో మూడుమైళ్ల దూరంలో — చిన్న నీలావతి అడ్డరోడ్డు దగ్గర— నిర్మానుష్యమైన వాతావరణంలో ముసిలి దెయ్యంలా టీ పాక—

ఆ పాకలో బిక్కుబిక్కుమంటూ కూర్చుంది యశోద.

చీటికి మాటికీ చీకట్లోంచి రోడ్డువైపు చూస్తోంది. తన బ్రతుకుని సరిదిద్దగలిగే వరదేవతలా కనిపించింది నల్లని తార్రోడ్డు. ఇంతవరకూ చీకట్లోనే కొట్టుకొంటున్న తన బ్రతుకుని ఈ రోడ్డు వెల్తుర్లోకి నడిపిస్తుందన్న గట్టి నమ్మకం.

మరికొద్ది సేపట్లో ఈ పరిసరాలకి, తనకి మిగిలినబంధం తెగిపోతుంది. కాశీబుగ్గ బస్టేండులో రాఘవరావు తనకోసం ఎదురు చూస్తుంటాడు. రాఘవరావు తలపుల్లోకి వస్తే తన బుగ్గల్లో మందారాలు విరుస్తా యెందుకనో?

విశాలమైన అతని ఛాతీమీద ఒరిగిపోతే ప్రపంచంలో మరేమీ కన్పించదు. పొడవైన అతనివేళ్లు తన కురులు సవరిస్తుంటే గుండెల్లో తియ్యని వీణానాదం ఆ వీణానాదంలో మోహనరాగం తను బ్రతుకంతా కోరుకునే వరం. ఇంత తియ్యని వరాన్ని దూరం చేద్దామని కసికట్టుగా ప్రయత్నించే బంధువర్గం.

బంధువులా—రాబందులు వాళ్లు !!

తనను గుండెలమీద అల్లారుముద్దుగా పెంచుకున్న నాన్న కూడా వాళ్లలో చేతులు కలిపేడు.

ముచ్చటగా పెంచుకున్న అందాల రామచిలుకని చేతులారా చంపుకుంటున్నారు.

తన బతుక్కి శాశ్వతంగా సమాధి కట్టబోతున్నారు.

చెన్నకేశవులు ఈ తాలూకా మొత్తాన్ని కొనెయ్యగల ధనవంతుడే కావచ్చు, ఒంటరిగా పది మంది రౌడీలని నేలకరిపించే బలవంతుడే కావచ్చు.

అయినా అతనితో జీవితాన్ని పంచుకోడానికి మనసు రాజీపడదు.

రాఘవరావు ఈ ఊళ్లో వి. డి. ఓ. గా జాయినవుతూనే తన గుండెల్లో తియ్యని కలవరం రేకెత్తించాడు.

ఊహ తెలిసిన కొత్తలో కలలో అప్పుడప్పుడు మురిపిస్తూ, ఆ అనుభూతిని కొన్నాళ్ల పాటు నిలిపే అందగాడు రాఘవరావులో కన్పించేడు.

అతన్ని చూస్తూనే విభ్రాంతి చెందింది. తనకోసం దేవుళ్లు పంపించిన నలచక్రవర్తిలా అనిపించాడు.

తన కళ్లలో భావాల్ని అతిసులభంగానే ఎరుకున్నాడు రాఘవరావు.

ఎంతచక్కగా మాట్లాడాడు! ! ఆ మాటల్లో పొందిక, తేనెపనస తొనల్లాటి తియ్యదనం కలకాలం తను కోరుకునేది !

వెలకట్టలేని వజ్రంలాంటి రాఘవరావుని కాదని, గుడ్డి గవ్వలాటి చెన్నకేశవుల సాంగత్యం తన కక్కర్లేదు.

చెన్నకేశవులు ఎవరి పెళ్లిలోనే తనని చూసి ముచ్చట పడ్డాడు. తనని పెళ్లిచేసికుంటానంటూ నాన్నకి కబురెట్టేడు. నాన్నతో పాటు బంధువర్గమంతా తనఅదృష్టానికి మురిసిపోయారు. పెళ్ళికాని కొందరు పడుచులు కొద్దిగా అసూయపడ్డారు

నిరాశ

చిగురువంటి చిన్నారిపాపలు
చేత పలకలు పట్టుకొని
బళ్లో కెడుతూంటే
నా దేశానికేం ? అన్న ధైర్యం నాకు.
కాని
ఆ గులాబీ కన్నుల్లో కన్నీళ్లు
చిరుగుల గుడ్డలు
వెన్నుతో నేస్తం కట్టిన పొట్టలు చూచి
ఇదా నా దేశం ? అన్న నిరాశ నాకు.

— ఎస్. మునిసుందరం

తన మనసులో ఉన్నమాట అతికష్టమ్మీద పెదవి పెగల్చి అమ్మతో చెప్పింది కొన్ని క్షణాల్లో ఇంట్లో కార్చిచ్చు.

పెద్దన్న రాఘవరావుని ఏమని బెదిరించాడో గానీ, రాఘవరావు నెలరోజులయింది తెలుపు మీద ఈ ఊరి విడిచి.

నగలు, నాణ్యాలు కోరినదే తడవుగా సమకూర్చిన నాన్న తన శాశ్వతమైన ఆనందానికి నిప్పంటిస్తున్నాడెందుకనో!

రాఘవరావుది తమకులం కాకపోవచ్చు. అతను తమలా మోతుబరి కాకపోవచ్చు — అయినా వేలెత్తి చూపగలిగే లోపం అతనిలో ఎక్కడుంది?

ఈ కులాలు, అంతస్థుల తారతమ్యాలు ఎంతవరకు ఇలా అడ్డు నిలుస్తాయి? పుట్టుక ముందు తెలియని కులం, మనిషి ఆగిపోయేకా వెనుకరాని కులం — ఇన్ని జీవితాల్ని గ్రహణం పట్టిస్తున్నదెందుకు?

తనని పెళ్లి కూతుర్ని చేసి అప్పుడే రెండు రోజులయింది.

కన్నీరు మున్నీరుగా తనలో సుళ్లు తిరిగే దుఃఖం ఎవరినీ కదిలించలేక పోయింది.

తన కన్నీటికి మరోలా భాష్యం చెప్పుకున్నారు పెట్నాలు.

"అప్పమ్మా—కంటతడి పెట్టకూడదు. ఆడపిల్ల ఎప్పుడూ తన ఇంటికి పరాయిదే. పెళ్లితో ఈ ఇంటిని విడిచి పెడ్తామేగానీ, అనుబంధం మరింత పెనవేసికుంటుంది" అంటూ ఓదార్చింది ఏలూరునుండి వచ్చిన మేనత్త.

ఉదయం ఇంటిముందు మ్రోగే సన్నాయి వాద్యం తన గుండెల్లో కంపనాన్ని రేకెత్తించింది.

చెన్నకేశవులితో తను పంచుకోబోయే జీవితానికి విషాదం ప్రతిధ్వనించింది.

ఈ రాత్రితో తన బ్రతుకు మంటగలవాల్సిందే.

చెన్నకేశవులు తన మందీమార్బలంతో ఉదయమే విడిదిచేసేడు.

అతనితో తోట సంబరంలో కూచున్నప్పుడు ఒళ్లంతా పలసు మరిగిపోయింది.

రాఘవరావు ప్రతిక్షణం గుర్తుకి వచ్చి రక్తమంతా గడ్డకట్టుకుపోయింది.

మంగమ్మ తను ఒంటరిగా ఉన్న సమయం చూసి రహస్యంగా తనతో చెప్పిన ఆ మాట విన్నంత వరకు మనసు తేలిక పడలేదు.

రాఘవరావు కాశీబుగ్గ బస్టాండులో ఎదురు చూస్తుంటాడట. ఆఖరి బస్సుకి తను వస్తే అన్నవరం కొండమీద పెళ్లిచేసుకుంటాడట

ఖరీదైన నగల్తో అమ్మ తనను అలంకరించింది బలిపశువులా.

బరంపురం పట్టుచీర మట్టబెట్టి తనను బొమ్మలా ముస్తాబు చేసేరు. వచ్చిపోయే స్నేహితురాళ్లు, రెండుప్రక్కలమట్నాలు తనకి క్షణంకూడా తీరిక లేకుండా చేసేరు.

అందర్నీ తప్పించుకు రావడానికి ఎంత శ్రమపడాల్సి వచ్చిందీ!!

ఆపాటి సాహసం చూపకపోతే జీవితమంతా చేదుగానే మిగిలిపోతుంది.

రంగుల రాట్నం

కొద్ది నెలలపాటు తనని అసహ్యించుకుంటారు బంధువర్గమంతా. క్రమంగా వాళ్లే అలవాటు పడిపోతారు.

అయినా రాఘవరావుది తమకంటే అగ్రకులమే కదా!

ఈ బస్సింకా రావడంలేదేమిటి ఖర్మ!

కుడి కన్నదురుతోందెందుకనో—??

చీకట్లోకి గుచ్చిగుచ్చి చూస్తోంది యశోద.

ఆందోళన, భయం, ఆరాటం, ఉద్వేగంతో ఏదో కొత్త అనుభూతి దొలుస్తోంది

* * *

ఆ బస్సు సరియైన వేళకే ఇచ్ఛాపురం విడిచిపెట్టి టెక్కలి వైపు పరుగు ప్రారంభించింది.

రాజపురంలో కొబ్బరికాయలు లోడ్‌చేసేసరికి గంటపైగా ఆలస్యమయింది. షావుకారు, డ్రైవరు లగేజి గురించి తగాదా పడ్తున్నారు.

ప్రయాణీకులు చాలసేపటి వరకు సహనం చూపేరు; కానీ ఎప్పటికీ తెగని లగేజీ బేరం వాళ్ల సహనాన్ని హరించింది.

మూక ఉమ్మడిగా కండక్టర్ మీద విరుచుకపడ్డారు.

కండక్టర్ మొదట్లో కొద్దిగా వాదించినా, పెరుగుతున్న గొంతుల్ని, ఆ గొంతుల్లో బలాన్ని తట్టుకోలేక విజిల్ ఊదేడు.

డ్రైవర్ ఒక్కసారి నిర్లక్ష్యంగా అతన్ని చూసేడు.

షావుకారు గీచి గీచి బేరమాడుతున్నాడు.

కండక్టర్ తన సీట్లోంచే బిగ్గరగా కేకేసాడు, "ఏట్రా నీ కక్కుర్తి? అంతుపొంతూ లేకుండా పోతోంది. అయినా మడిసికి మరీ ఇంతాశ పనికిరాదురోయ్. నీ కోసమని ఎంతసేపు బస్సాపమంటావు?"

పొద్దున్న ఇచ్ఛాపురం సంతకి పేసింజర్లని మందలు మందలుగా ఎక్కించినందుకు కండక్టర్ మీద చిరాకు పడ్డాడు డ్రైవర్.

ఆ ఉక్రోషాన్ని ఇలా బదులు తీర్చుకున్నాడు కండక్టరు.

ఆ మాటతో డ్రైవర్ కోపం నసాళాని కెక్కింది.

ఎటూ తెగని షావుకారు జిడ్డు బేరమ్మీద కోపం ఒక్కసారి చివ్వున పైకెగసింది కండక్టరు మీద.

"కక్కుర్తి నా కొడుకువి నువ్వురా — నేను కాదు. పొద్దున్న రెండు గంటల సేపు సంతి బేరానికి బస్సులోడ్ చేస్తూ ఆలీసెం చేసినప్పుడెక్కడికి పోయిందిరా నీ బుద్ధి?

నీతులు ఎదుటివాడికి చెప్పడానికేనా దొరేయ్. నీలాగ పతీ అర్ధరూపాయి టిక్కెట్టికీ కక్కుర్తి పడితే నేనూ నీలాగ బస్సు కొనీసుండే వోణ్ణి-"

మాటామాటా పెరిగేయి.

తేదీలు, వారాలతో సహా ఒకర్నొకరు చెరిగేస్తున్నారు.

ఇప్పుడు బస్సు నడవనందుకు పేసింజర్లట్టే బాధపడ్డంలేదు. ఏ ఖర్చూ లేకనే ఒక్కని వినోదాన్ని తిలకిస్తున్నారు. క్లీనరు కుర్రాడు ఎటూ చెప్పలేక సతమత మవుతున్నాడు.

ప్రొప్రైటరు దగ్గర నీ గుట్టు మట్టులన్నీ బయట పెడ్తానని బెదిరించాడు డ్రైవరు.

నిన్ను ప్రొప్రైటరుకి చెప్పి నీ ఉద్యోగం ఊడ బీకిస్తానన్నాడు కండక్టరు.

ఇద్దరి తప్పులకి ఉమ్మడి సాక్షిగా మిగిలేడు క్లీనరు.

మందసా హెడ్మేష్టరు, సారంగపురం ప్రెసిడెంటు రాజ్యాంగకంగా ఇద్దరికీ రాజీ కుదిర్చేరు.

ఎలాగైతేనేం బస్సుకదిలింది.

డ్రైవరు రక్తం మరిగిపోతోంది.

కండక్టరు మనసు కకావికలయింది.

కసిగా ఏక్సిలేటరు త్రొక్కుతూ సూపర్ సోనిక్ జెట్‌లా బస్సు నడుపుతున్నాడు డ్రైవరు.

అడపా తడపా రోడ్డుప్రక్కగా నిలిచి చేతులెత్తుతున్న పేసింజర్లని కుమ్మరి పురుగుల్లా చూస్తున్నాడు కండక్టరు.

తార్రోడ్డుని చీలుస్తూ జెర్రిగొడ్డులా దూసుకుపోతోంది బస్సు.

ఆ వేగం కొందరికి థ్రిల్లింగ్‌గానూ, మరి కొందరికి ప్రాణసంకటంగానూ అనిపిస్తోంది.

తోక తెగిన చుక్కలా జర్రున దూసుకొస్తున్న బస్సు వేగానికి, శబ్దానికి భయపడి పశువుల కుర్రాళ్లు తప్పుకుంటున్నారు.

పశువుల మందలు చెల్లాచెదురుగా తలో దిక్కూ పరిగెడ్తున్నాయి

* * *

"అదిగో బస్సొచ్చేస్తోంది."

దాదాపు అరిచేడు రావులు.

నారాయణ మూలుగు క్రమంగా బలహీనమవుతోంది.

వరదలా కారుతోంది నురగ.

"దద్దా — ఈణ్ణి బస్సులో ఏసుకుంటూడంటావా?" అని తన అనుమానం బయటపెట్టిన ఎంకటేసాన్ని కొరకొరా చూసేడు రావులు.

"వేసికోక ఏం చేస్తాడయ్యా? మనిషి చావు బ్రతుకుల్లో కాదనడం వాడికి వశమా- అలా చేస్తే రేపు రూట్లో మళ్లీ బస్సు తిప్పగలడా?" అన్నాడు సత్యం.

చీకటిని చీలుస్తూ బస్సు హెడ్‌లైట్లు ఎవ్వరూ ఊహించనంత వేగంగా దూసుకొస్తున్నాయి.

రావులు కండువా సరిచేసుకున్నాడు.

సత్యం రోడ్డు చివర్న నిలబడి చేతులడ్డం పెట్టేడు.

బస్సు మెరుపులా వాళ్లని దాటి పరుగెత్తింది.

రావులు బస్సు వెనుక కొంతదూరంగా పరిగెత్తేడు చివరి ఆశతో.

తుపాకీ గుండులా దూసుకుపోయింది బస్సు.

సత్యం గుండెల్లో భూకంపం.

నారాయణ పెళ్లాం గుండెల్లో అగ్నివర్షం

* * *

దూరంగా కన్పిస్తున్న బస్సులైట్లు యశోద ఆరాటాన్ని తీవ్రంచేసాయి. ఇప్పటికే ఆలస్యమయింది.

తనకోసం వెతకడం ప్రారంభించి ఉంటారు ఇంట్లో. పట్టుబడితే నరకం తప్పదు.

దేవుడు కరుణించేడు, బస్సు వచ్చేస్తోంది.

చుట్టూ ఒక్కసారి కలయచూసి, ముసుగు తలపైకి లాక్కుని రోడ్డు ప్రక్కన నిలబడింది యశోద.

బస్సు బాగా దగ్గరయింది.

యశోద చేయి చాచింది.

అయినా, బస్సు నిర్లక్ష్యంగా దూసుకుపోయింది.

దూరమవుతున్న ఎర్రలైట్లని చూస్తునే గుండె జారిపోయింది. ఏం చెయ్యాలో తెలీని అయోమయంలో నిస్సత్తువగా నిలబడింది.

ఆ క్షణంలో రాఘవరావు గుర్తుకిరాలేదు. తనని నేటాడ వస్తున్న చెన్నకేశవులే మనసులో మెదిలేదు. రెండు చేతుల్లో తన ముఖాన్ని దాచుకుని వెక్కివెక్కి ఏడుస్తోంది యశోద.

* * *

ఇవాళ అప్పుడే మంగళవారం — ఇచ్ఛాపురం బోర్డరు శెలవు. అట్నుండి లారీలు వచ్చే ఆశ కూడా లేదు.

ఈ బస్సుకి కాశీబుగ్గ చేరి ఉంటే కోణార్క ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కి తెల్లారక ముందే కలికిమూర్తి ఎదుట హాజరయ్యేవాడు.

తనది తొలినుండి దురదృష్ట జాతకమే.

బ్రాహ్మణింట్లో పుట్టడంతోనే అవశృతి ప్రారంభమవుతుంది జీవితంలో. ఇంటికి ఈ దరిద్రపు ముఖాన్ని చూపాలంటే బాధగా ఉంది.

* * *

నారాయణ మూలుగు పూర్తిగా ఆగిపోయింది. అతని ఆత్మ పరమాత్మని వెతుక్కుంటూ పైకి ఎగిరి పోయింది. రావులు నిర్ధారణ చేసేడు నారాయణ చచ్చిపోయాడని.

నారాయణ పెళ్లాం గుండెలు బాదుకుని ఏడుస్తోంది.

మంచం నారాయణ శవాన్ని ఊరివైపు తీసుకుపోతోంది.

గాలికి కొట్టు మిట్టాడుతున్న లాంతర్లు తమ గుడ్డి వెలుతుర్లోవాళ్లని నడిపిస్తున్నాయి

కొందరు కావందుని తిట్టుకుంటుంటే, మరి కొందరు రేపటి తతంగం గురించి ఆలోచిస్తున్నారు.

యాంత్రికంగా వాళ్ల వెనుక నడుస్తున్నాడు సత్యం.

* * *

యశోద అన్నలు ఆమెని వెతుక్కుంటూ వచ్చేరు

వేటగాళ్లకి చిక్కిన లేడిపిల్లలా ఆమె బెదిరిపోతోంది.

"సిగ్గులేదటే, ఎంతకిబరితెగించేవు?" చెంప చెళ్లుమనిపించేడు పెద్దన్న.

"అయిందేదో అయింది. ఈ సంగతి వేరెవరికీ తెలీకుండా జాగ్రత్తపడాలి"— అంటున్నాడు రెండో అన్న.

ఆమె జబ్బని బలంగా పడిసి పట్టుకున్నారు వారిద్దరూ.

ఆమె గింజుకోలేదు, రక్కలేదు.

వాళ్లతోపాటు అడుగులు కలుపుతోంది.

ఊరు క్రమంగా దగ్గరవుతోంది.

* * *

జీవితం గురించి ఎందరో ఎన్ని రకాలుగానో నిర్వచించేరు.

కొందరి సమాధులమీద కొందరి పునాదులు నిర్మింపబడతాయి.

ఒకరికి జరిగిన న్యాయం మరొకడికి అన్యాయమే అవుతుంది.

ఇవన్నీ—మన కళ్లకి కనిపించే దృశ్యాలు, సత్యాలు.

అయితే— కనబడని దేవుడే ఈ తోలుబొమ్మలాటని నిర్వహిస్తుంటాడంటారు వేదాంతులు

ఇప్పుడు దురదృష్టం అన్పించిన సంఘటనే మరోక్షణంలో అదృష్టం అనిపించగలదు కూడా.

జీవితంతో రాజీపడడం జీవితం కోల్పోవడం కన్నా ఉత్తమం.

చావు జీవితానికి ముగింపు.

రాజీ జీవితానికి పొడిగింపు.

ముగింపుకన్నా పొడిగింపు అందరూ కోరుకొనేదే కదా!

నీలావతి దాటి మరో రెండు మైళ్లు పరిగెత్తేకా బొడ్డుపాడు జీడిమావిడి తోట దగ్గర భయంకరమయిన మలుపు తిరుగుతుంది రోడ్డు.

డ్రైవరు ఏక్సిలేటరు కసిగా తొక్కుతూ బస్సు పోనిస్తున్నాడు.

మలుపు కటువైపు ఒకటి, రెండు, మూడు వరుసగా వది గడ్డిబళ్ళు

బళ్ళకుర్రాళ్లు తొట్టెల్లో వల్లగా నిద్రపోతున్నారు.

డ్రైవరు ఫర్లాంగు దూరంనుండే హారన్ కొడ్తున్నాడు

బళ్ళు దగ్గరయ్యేకొద్దీ అతనిలో సహనం నశిస్తోంది.

సైడు తీద్దామంటే రోడ్డు చాలదు.

గేరు మార్చేడు. పని చెయ్యలేదు.

బ్రేక్ తొక్కేడు. పట్టడంలేదు.

బళ్లు మరింత దగ్గరవుతున్నాయి.

ముచ్చెమటలు పోస్తున్నాయి డ్రైవరుకి.

తన బలమంతా కూడ గట్టుకుని స్టీరింగ్ చక్రం శక్తికొద్దీ తిప్పేడు ఎడం వైపుకి.

కంట్రోల్ తప్పిన బస్సు నేరేడు చెట్టుకు గుద్దుకుంది.

విస్ఫోటం—మంటలు.

ఆర్తనాదాలు—తెగిన శరీర భాగాలు.

రోడ్డు దిగి పొలాల్లోకి పరిగెత్తుతున్న ఎడ్లబండ్లు.

తొట్టెల్లోంచి జారిపడ్డున్న బళ్ళకుర్రాళ్లు.

క్షణంలో ఆ ప్రాంతం శ్మశాన వాటికలా తయారయింది.

* * *

అందుకే ముగింపుకన్నా రాజీ మంచిదంటాను.

చావుకన్నా బ్రతుకు ప్రియమైనదంటాను. ●



[illegible] అనుబంధం

[illegible]గుంట రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

బాప తరువాత తనను అంతగా అభిమానించిన మరో వ్యక్తి రజాక్.

ఏడోతరగతి నుంచీ ఏడేళ్ళపాటు వరసగా ఇద్దరూ కలసి చదువుకున్నారు ... కాపీలు కొట్టి పరీక్షలు ప్యాసవుతూ వచ్చారు. జీవితాన్ని అనుభవించటానికి సులువైన మార్గాలు రజాక్‌కి ఎన్నో తెలుసు... అతని దగ్గరనుంచి కొన్నింటిని తనూ నేర్చుకున్నాడు.

రజాక్ రకరకాల వ్యాపారాలు చేస్తుంటాడు. బొంబాయి నుంచి అప్పుడప్పుడు రిస్టువాచీలూ, ట్రాన్సిస్టర్లూ — విదేశీ మందులూ సంపాదించు కొచ్చి లాభాలకు అమ్మటం — సమయం సందర్భం కలిసివస్తే — బరువుగా కనిపించే జేబుల్ని కత్తిరించటం—ఇంకా ఇలాంటివే మరికొన్ని...

కొన్నింట్లో తనుకూడా చేతులు కలుపుతూంటాడు...

ఒకసారి ఆ చేతులకు బేడీలు పడితే తనను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. చార్మినార్ దగ్గరవున్న పోలీసుస్టేషన్లో నాలుగు రోజులుంచారు. మూడో రోజున కాబోలు బావ వచ్చాడు తనని విడిపించటం కోసం. అక్కడ కనిపించిన ప్రతి కానిస్టేబుల్నీ బ్రతిమలాడాడు.

బావ ప్రవర్తనకు జాలిపడి —

''రెండు రోజుల్లో వదిలేస్తాంలెండి'' - అని ఇనస్పెక్టరుగారు అన్నప్పుడు — ఘన విజయం సాధించిన సంబరంతో తన దగ్గరకు వచ్చి రెండు చేతులతోనూ — కటకటాల్లోంచి తన భుజాలు తడుముతూ—

''ఇనస్పెక్టర్‌గారికి చెప్పాన్లే!... రేపో ఎల్లుండో వదిలేస్తామన్నారు''. — అని అన్నప్పుడు తను సిగ్గుతో చితికిపోయాడు.

కానీ —

''ఇలాంటి వెధవపనులు చేసి నా పరువు తీసేకంటే— ఇంత విషం తాగి ఛావాల్సింది''— అంటూ అప్పుడేకనుక బావ గట్టిగా శపించివుంటే — తాను నిజమైన బ్రతుకేమిటో తెలుసుకునేందుకు ప్రయత్నించేవాడేమో ?

ఒకటి రెండుసార్లు జైలుకు వెళ్ళొచ్చినా తనకు బుద్ధిరాలేదు.. రజాక్‌తో స్నేహమూ మానలేదు.

రజాక్ నడుస్తున్నది సరైన త్రోవకాదని తనకు బాగా తెలుసు... ఆ విషయం నాలుగయిదుసార్లు అతనితో చెప్పాడు కూడా... కానీ తన వుపదేశాలు రజాక్‌కి రుచించకపోగా తనను పిరికివాడికింద జమకట్టాడు. బ్రతకటం చేతకాని అసమర్థునిగా పరిగణించాడు.

జరిగిన కథ — 3 : చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయి, ఉన్న వూరు వదిలి హైద్రాబాద్‌లో తన అక్క దగ్గరుంటున్న భానుమూర్తి, ఇల్లు అమ్మకం విషయంమీద తిరిగి ఆ వూరు వస్తాడు. అక్కడి ప్రదేశాలను చూస్తుంటే అతనికి గతస్మృతులు జ్ఞప్తికి వస్తూంటాయి. భానుమూర్తిని కరణంగారి అమ్మాయి సుధ పెళ్ళి చేసుకోమని అడుగగా, తనకా అర్హత కలిగినప్పుడు తప్పకుండా చేసుకొంటానని సమాధానమిస్తాడు. భానుమూర్తి తల్లిదండ్రులు పోయిన తరువాత అతని బాధ్యతను, అక్కయ్య జానకికి ఇష్టంలేక పోయినా బావ రాజారాం స్వీకరిస్తాడు.

అసలు రజాక్ మాటల్లో ఏదో మంత్రశక్తి వుంది... నవ్వుతూ మాట్లాడుతాడు. స్వర్గమనేది అరచేతిలోనే వున్నదంటాడు. ఆ స్వర్గాన్ని తాను అనుభవిస్తాడు. తనను నమ్ముకున్నవాళ్ళకూ రుచి చూపిస్తాడు.

తను రెండోసారి అరెస్టయినప్పుడు రజాక్ కూడా పోలీస్‌స్టేషన్‌కి వచ్చాడు పరామర్శించటానికి...

''రెండు మూడు వారాలు శిక్షవేసి వదిలేస్తార్లే... భయపడకు !'' — అంటూ ధైర్యం చెప్పాడు. తాను అలా చాలసార్లు జైలుకి వెళ్ళొచ్చినట్లు కూడా గుర్తు చేశాడు. పైగా ఎన్నో సుఖాలను అనుభవిస్తున్నప్పుడు కొన్ని కష్టాలను భరించటం కూడా నేర్చుకోవాలన్నాడు.

రజాక్ చెప్పిన సూత్రాలన్నీ తనకు బాగా వంట పట్టాయి. ఇంటిపట్టున వుండకుండా— ఎక్కడెక్కడికో తిరుగు తున్నాడు. ఏమిటేమిటో చేస్తున్నాడు

నిజానికి ఇలా రెండు రోజులకో మూడు రోజులకో — ఇంటికి వస్తున్నాడంటే — అందుకు కారణం తన చేతిలో డబ్బు అయిపోవటమో అక్కయ్య చేతివంటకు మొహం వాచి రావటమో కానేకాదు, బావ మాటలు వినాలనీ, ఆ మాటల్లోని ఆప్యాయత రుచి చూడాలనీ !

బావ చేస్తున్న ఉద్యోగం ఏమంత గొప్పది కాదు. అందులోనూ హైదరాబాద్ లాంటి మహానగరంలో — అయిదుగురు పిల్లలతో హాయిగా బ్రతకాలంటే మాటలు కాదు. అందుకే ఆఫీసులో పని పూర్తికాగానే ఒకటి రెండుచోట్ల 'పార్ట్ టైం' ఉద్యోగాలు కూడా చేస్తున్నాడు బావ.

అయినా నెలాఖరులో దేనికో ఒకదానికి ఇబ్బందే!.. రామానికి పుస్తకాలు కావాలనో, రెండోవాడికి పిక్నిక్‌కి డబ్బు కావాలనో — అదీ ఇదీ కాకపోతే ఇంట్లో 'గ్యాస్' అయిపోయిందనో — ఇలాగే దేనికో ఒకదానికి ఇబ్బంది. అక్కయ్య అసహనంగా మాట్లాడటం...బావ చిరాకు పడటం... ఇవన్నీ తను గమనిస్తూనే వున్నాడు.

అందుకే... తన ఇల్లు అమ్మగా వచ్చిన అయిదువేలల్లో సగానికి పైగా ఖర్చు అయిపోయింది.

సీతామహాలక్ష్మి పెళ్లికోసం పదిహేను వందలిచ్చాడు. వేణు గోపాలస్వామికి వెండి కిరీటం చేయించమని అయిదు వందలు ఇచ్చాడు. అంతకు మించిన మంచి పనులు తన జీవితంలో ఇక ముందు చేయగలడనే నమ్మకం తనకెలాగూ లేదు. ఎటొచ్చీ — తన మనసుకు ఇష్టంలేని ఖర్చంటూ జరిగిందంటే — అది సుందరానికి అయిదు వందలు ఇవ్వటం ...!

సుందరం!!

సుందరం కూడా తనతో కలసి చదువుకున్నవాడే ఒకప్పుడు... వాళ్ళ నాన్న పోవటంతో చదువుకు స్వస్తి చెప్పి—మేనమావ సాయంతో హోటల్ పెట్టాడు. తర్వాత కొంత కాలానికి దాంట్లో ఒక భాగంగా 'బార్' కూడా ప్రారంభించాడు.

సుందరం పెట్టిన 'బార్'లో తాను, రజాక్‌తో కలసి ఎన్నోసార్లు తాగాడు. ఎంతో డబ్బు ఇద్దరూ కలసి బాకీపడ్డారు. అప్పుడప్పుడు తీర్చేది తీర్చేస్తున్నా—తీర్చవలసింది ఇంకా అయిదు వందలు మిగిలిపోయింది.

అదంతా జమ చేసేవరకూ తన బార్‌కి రావద్దని ఓ రోజు ఖచ్చితంగా చెప్పేశాడు సుందరం. పైగా ఈమధ్య దాన్ని తీర్చమంటూ ఒత్తిడి చేస్తున్నాడు.

అందుకే ఇల్లు అమ్మేసి హైదరాబాద్ రాగానే — ముందుగా అయిదు వందలూ సుందరానికి జమకట్టెయ్యమని రజాక్ చేతికి ఇచ్చాడు.

''ఇక మిగిలిన డబ్బయినా బావగారికి ఇచ్చేయాలి!'' — అని నిర్ణయించుకున్నాడు భానుమూర్తి.

ఆ తరువాత చాలాసేపు ఇంకా ఏవేవో ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయాడు.

6

''రేపు మనిద్దరం చాలా ముఖ్యమైన పని చేయాలి!''

''ఏమిటి?''

''అది చెప్పటానికే ఇక్కడకు రమ్మన్నది!...రా ... అక్కడ బెంచీమీద కూర్చుందాం...''

ఇద్దరూ ముందుకు నడిచి — టాంక్ బండ్‌మీద—ఎవరూ లేనిచోట ఖాళీగావున్న బెంచీమీద కూర్చున్నారు.

ఆఫీసులు మూసేసే సమయం కావటంచేత, రోడ్డంతా సిటీబస్సులతోటీ—స్కూటర్లతోటీ — వచ్చేపోయే జనంతోటీ—హడావిడిగా వుంది.

''ఇవ్వాళ పొద్దున్న పనుండి జీవన్‌లాల్ షాపుకి వెళ్లాను. నేను వెళ్ళేసరికి జీవన్‌లాల్ ఎవరితోనో—ఫోనులో మాట్లాడుతున్నాడు... తనకు అర్జంటుగా సరుకు కావాలనీ — అందుకోసం రేపు సాయంత్రం నాలుగుగంటలకి ఏళ్ళైవేలిచ్చి తనగుమాస్తాని పంపిస్తున్నాననీ — అతని ద్వారానే సరుకు పంపించమనీ అవతలి వాళ్ళకు చెప్పటం విన్నాను'' — చెప్పటం ఆపి, సిగరెట్ వెలిగించుకున్నాడు...



హుస్సేన్‌సాగర్ అవతల ఒడ్డున - విమానం ఒకటి క్రిందకు దిగుతోంది

'ఇంతకీ నేను చేయవలసిన పనేమిటో చెప్పలేదు!''

''అదే చెబుతున్నాను! జీవన్‌లాల్ షాప్లో పని చేస్తున్న అకౌంటెంట్ రేపు సాయంత్రం నాలుగ్గంటలకు షాపునుంచి బయల్దేరుతాడు. అతన్ని నేను ఓ టాక్సీలో అనుసరిస్తాను. నువ్ వేరే ఆటో తీసుకుని మా ఇద్దర్నీ దూరంనుంచి వెంబడించాలి.''

'అంటే?' అర్థం కాలేదు భానుమూర్తికి

'జనంలేని చోటుచూసి - ట్రాప్ చేసి - ఆ ఎకౌంటెంట్ తీసుకెళ్లే క్యాష్ బ్యాగ్‌ను ఎలాగో అలా సంపాదిస్తాను నేను. దాన్ని సంపాదించగానే - వెనుకగా వచ్చే నీకు సిగ్నల్ ఇస్తాను. మూడో వ్యక్తివాడికి తెలియకుండా ఆ క్యాష్‌బ్యాగ్‌ను నీకు అందిస్తాను. ఎలావుంది ఐడియా?''

ఏదో సినిమాల్లో జరిగే సంఘటనలా వుంది. అంత చాకచక్యంతో పని చేయటం నీకు చేతనయితే కావచ్చునేమోకానీ నాకు మాత్రం ధైర్యంలేదు. కావాలంటే ఎవరి దైనా జేబు కత్తిరించమను - కత్తిరించి పారేస్తాను! పైగా నువ్వెక్కే టాక్సీ డ్రైవరు నిన్నూ నన్నూ కూడా పోలీసులకు పట్టిస్తే - పరమనెంటుగ కటకటాలు లెక్కపెట్టుకుంటూ కూర్చోవాలి'' - అన్నాడు భానుమూర్తి మామూలు ధోరణిలో

''చూడు బ్రదర్ నువ్ అల్ప సంతోషివి. ఎప్పుడూ పిక్‌పాకెట్‌గాళ్ళలా బ్రతికాలన్నా కష్టమే! లదీకాక, ఇవా ళ మార్కెట్‌లో జేబుకొట్టే వాళ్ళు కూడ చాలా మంది తయారవుతున్నారు. అందుకని మనం, మనకున్న అనుభవంతో, మరో మెట్టుపైకి వెళ్లాలి!''

రజాక్ మాటలు వింటూ వుండి పోయాడు భానుమూర్తి

అతని మౌనాన్ని అవకాశంగా తీసుకొని - మళ్లీ చెప్పటం ప్రారంభించాడు రజాక్

''పొద్దున్న నేను ఓ నగ అమ్మటానికి జీవన్‌లాల్ షాపుకి వెళ్లాను. అప్పుడే, అతను ఫోనులో మాట్లాడింది విన్నాను. వెంటనే నాకీ ఐడియా వచ్చింది. నాకు తెలిసిన టాక్సీ డ్రైవర్ని కలుసుకుని

అనుభూతి – అసంబంధం

మాట్లాడాను. మనతో చేయి కలపటానికి వాడు సిద్ధంగా వున్నాడు. అనుకున్న ప్రకారం పని జరిగిపోతుంది. వాడి వాటా పదివేలు. మిగతా సలభై వేలూ మనిద్దరివీ!'' భానుమూర్తి భుజం తడుతూ చెప్పాడు రజాక్

ట్యాంక్‌బండ్ మీద లైట్లన్నీ ఒక్క సారిగా వెలిగాయి. హుస్సేన్ సాగర్ మీద నుంచి చలిగాలులు వీస్తున్నాయి. జేబులో వున్న కర్చీఫ్ తీసి మెడచుట్టూ కట్టు కున్నాడు భానుమూర్తి

'రేపు పొందబోయే విజయానికి గుర్తుగా ఈ రాత్రి పద్మిని ఇంట్లో పండుగ చేసుకుందాం. కమాన్! - చివరి వరకూ కాలిన సిగరెట్టును దూరంగా విసిరేసి - అక్కడనుంచి లేచాడు రజాక్

అప్రయత్నంగానే కదిలాడు భాను మూర్తి. పద్మిని పేరు ఇదివరలో ఒకసారి చూశాడు

పద్మిని చాలా అందంగా వుంటుంది. ఆమె పెదాలు పల్చగా వుంటాయి. శరీరం పచ్చగా వుంటుంది. ఆమెనవ్వు చిక్కగా వుంటుంది. ఆమె నడుం సన్నగా వుంటుంది. ఆమె మాటలు తియ్యగా వుంటాయి. రికార్డ్‌ప్లేయర్ పెట్టుకుని అందులో వచ్చే పాశ్చాత్య సంగీతానికి అనుగుణంగా డాన్స్ చేయగలదు. హైదరాబాద్‌లో తీసే సినిమాల్లో చిన్న చిన్న వేషాలు వేస్తూంటుంది. ఒకటి రెండుసార్లు రవీంద్రభారతిలో నృత్య ప్రదర్శనలు కూడా ఇచ్చింది

పద్మినిని మొదటి సారిగా తనకు రవీంద్ర భారతిలోనే రజాక్ పరిచయం చేశాడు

పద్మిని భర్త ఏదో బిజినెస్ చేస్తూంటాడు. ఆ 'బిజినెస్'లో ఒకటి రెండు సార్లు పద్మినినే పెట్టుబడిగా పెట్టాడు. రాను రాను అలాంటి అవసరాలు అతనికీ ఎక్కువయ్యాయి. ఇలాంటి జీవితం ఆమెకీ అలవాటయి పోయింది

విందులకూ వినోదాలకూ ఆమె ఎంత డబ్బయినా, విచ్చలవిడిగా ఖర్చు పెడుతుంది. మళ్లీ అంతకంతా సంపాదిస్తుంది. ఆమె కోసం చాలామంది 'క్యూలో' వుంటారు.

అయినా ఆమెకు రజాక్ అంటే ప్రత్యేక మయిన అభిమానం

సాధారణంగా దొరకని విదేశీ సరుకుల్ని ఆమెకు సప్లై చేయటం కూడా అలాంటి అభిమానం చూపటానికి ఓ కారణం కావచ్చు

ఈ విషయాలన్నీ రజాక్ తనకు ఎప్పుడో చెప్పాడు

మరో అరగంటకు వాళ్లెక్కిన ఆటో రిక్షా మెహదీ పట్నంలోని పద్మిని ఇంటి ముందు ఆగింది

మూసివున్న కిటికీ అద్దాలలోంచి వెలుతురు కనిపిస్తోంది

బజ్ నొక్కగానే నౌకరు తలుపు తీశాడు. హాలులో కాలుపెట్టిన భానుమూర్తి క్షణంసేపు ఆశ్చర్యపోయాడు

మెత్తని కాశ్మీర్ తివాసీ. గోడచుట్టూ ఖరీదైన సోఫాలు. వాటిలో బాలీసులు. మధ్యలో గుండ్రంగా తిరిగే సంవరీ. అక్కడక్కడ అందమైన నగ్న స్త్రీ బొమ్మలు. గోడలకు ఫ్రెంచ్ ఆయిల్ పెయింటింగులు. గోడమూలల్లో అమర్చిన అందమైన పూల దాన్‌లూ. పైనుంచి వ్రేలాడే రంగురంగుల గుత్తుల్లాంటి బల్బుల్లోంచి పల్చని వెలుగులు

ఇంద్రలోకంలో అడుగు పెట్టిన అనుభూతి కలిగింది భానుమూర్తికి

రజాక్ అతనిచేయి పట్టుకుని ఎడం ప్రక్కన మేడ మీదకు వెళ్లే మెట్లవైపు తీసుకెళ్లాడు. భానుమూర్తి అక్కడ నిలబడి పైకి చూశాడు. మెట్లవంపులో, వయ్యారంగా నిలబడి వారిద్దరివైపూ చిరునవ్వుతో - చూస్తోంది పద్మిని


గులాబీ రంగు 'మేక్సీ'లో ఆమె ఎంతో అందంగా వుంది. మెట్లెక్కి ఇద్దరూ ఆమెను చేరుకున్నారు. ఇద్దరినీ ఆహ్వానించి తన డ్రాయింగ్ రూమ్‌లోకి తీసుకెళ్లింది

ఆ గదిలో వెలుతురు పల్చగానూ, నీలంగానూ వుంది

అక్కడున్న సోఫాల్లో ముగ్గురూ కూర్చున్నారు

మైకేల్ వచ్చి బాటిల్సూ, గ్లాసులూ, చిప్సూ, జీడిపప్పూ, అక్కడి బల్లమీద వుంచి ఫ్రిజ్‌లోంచి తీసిన సోడాలను 'ఓపెన్' చేసి - వెళ్లిపోయాడు

భానుమూర్తి ఇబ్బందిగా అటూఇటూ కదిలాడు సోఫాలో. రజాక్ చాలా హుషారుగా



అతడికి 3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు

మీ పాపాయికి కావలసినది ఫారెక్స్

పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

3 నెలల వయస్సు—ఘన ఆహారం ప్రారంభించవలసిన సమయం.

3 నెలలు నిండాక, పాపాయి పెరిగే అవసరాలకు కేవలం పాలు మాత్రమే సరిపోవు. పాపాయి చురుకుగా, తొందరగా పెరుగుతూంటాడు. అంచేత కేవలం పాలు ఇవ్వగలిగే వాటికన్నా ఎక్కువ కాలరీలు అతడికి కావాలి. అంతేకాదు, పాలు తాగడాన్ని తగ్గించి హెచ్చు కాలరీలు ఇచ్చే ఘన ఆహారం అతడికి అవసరం. ఈ సమయంలోనే మీ పాపాయికి నమలడం అలవాటు కావాలి. అప్పుడే, తర్వాత "పెద్దలు తినే" ఆహారాలను చక్కగా నమిలి మింగగలుగుతాడు. పైగా, పాపాయికి ఇప్పుడు రుచి అనుభవం కూడా పెరుగుతూంటుంది. అంచేత, అతడికి కొత్త రుచుల్ని పరిచయం చెయ్యవలసిన సమయం ఇది.

3 నెలల వయస్సు—మరింతగా ఐరన్ కావలసిన సమయం.

"పాపాయికి ఘన ఆహారాలు ప్రారంభించేందుకు 2-4 నెలల మధ్య వయస్సు ఉత్తమమైనది. పాలు మంచి ఆహారమే అయినప్పటికీ, ఐరన్ లేనందువల్ల అది సంపూర్ణ ఆహారంకాదు. అందుకే పాపాయికి ఐరన్ గల ఘన ఆహారాలు కావాలి."

డాక్టర్ సుభాష్ సి. ఆర్య:
"ఇన్‌ఫేంట్ అండ్ చైల్డ్ కేర్ ఫర్ ది ఇండియన్ మదర్."

డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారు చేయబడిన ఆహారం ఫారెక్స్. మీ పాపాయి సున్నితమైన జీర్ణశక్తికి అనువుగా వుండేటట్లు ముందే పచనం చేయబడింది. ఫారెక్స్‌లో ఉన్నాయి—సత్వర పెరుగుదలకు ప్రొటీన్లు; శక్తి కోసం కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు; దృఢమైన ఎముకలు, గట్టి పళ్ల కోసం కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు; ఆరోగ్యవంతమైన రక్తం కోసం ఐరన్. వీటన్నిటి వల్లా ఫారెక్స్, పాపాయి సంపూర్ణమైన పెరుగుదలకు ఆదర్శవంతమైన ఘన ఆహారం.

ఉచితం!

"పాపాయి మొదటి ఏడాది పుస్తకం." కొత్తగా తల్లులైనవారు పిల్లల పట్ల తీసుకోవలసిన శ్రద్ధ గురించి సులభ రీతిలో వివరిస్తుంది. మీ ప్రతి కోసం ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

పి. ఒ. బాక్స్ నం. 19119, (FAR 15 T), బొంబాయి 400 025.





డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్

సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

CASGLF-7-244 Tel

వున్నారు ఏవేవో విషయాలు మాట్లాడేస్తున్నాడు పద్మిని నవ్వేస్తోంది అలా ఆమె నవ్వుతున్నప్పుడు ఆమె బుగ్గల్లో సొట్టలు పడుతున్నాయి

ఒక రౌండు పూర్తయింది ఆ మత్తులో కూడా — మాటి మాటికీ పద్మిని తనవైపే చూడటం — భానుమూర్తి గమనిస్తూనే వున్నాడు ఆమె కళ్లు తన కళ్లతో కలిసినప్పుడల్లా — అతనిలో విచిత్రమైన సంచలనం కలుగుతోంది

ఆమె బల్లమీదకు వంగినప్పుడు - మాక్సీ లోనెక్' లోంచి ఉబికిన పచ్చని ఒంపులు కనిపించి కవ్విస్తున్నాయి

అంతలో మళ్లీ మైకేల్ ఒకసారి వచ్చి కొత్త బాటిల్స్ పెట్టి ఖాళీ అయిన వాటిని తీసేసాడు

పద్మిని నడుం చుట్టూ చేయివేసి, దగ్గరకు లాక్కుని, ఎర్రగావున్న ఆమె పెదాలపై ముద్దు పెట్టుకున్నాడు ఆ సంఘటనను చూసిన భానుమూర్తి తప్పు చేసిన వానిలా తల వంచుకున్నాడు

ఇంకో రౌండు తీసుకుందామా ?''— అడిగాడు రజాక్

''వద్దు '' అతని కళ్ళల్లోకి మత్తుగా చూస్తూ అంది పద్మిని

''అవునుమరి ! ఇక్కడే తెల్లవారిపోతే ఎలా ?'' - బిగ్గరగా నవ్వేశాడు రజాక్ ఆ నవ్వు జుగుప్సను కలిగించేదిగా వుంది భానుమూర్తికి

''అయితే ముందెవరూ ?''— కొంటె చూపులు చూస్తూ అడిగింది

''నీ అందాన్ని పొందే అనుభవం వాడికి ఇదే మొదట. అందుకని ముందు అతనే వస్తాడు తొందరగా మాత్రం పంపించు! అందాకా ఇది ఖాళీ చేస్తాను''— విస్కీబాటిల్ మూత తిప్పుతూ అన్నాడు రజాక్

పద్మిని లేచి తనచేతిని భానుమూర్తికి అందించింది

ఆ చేతిని అందుకుని — అరచేతిలో ముద్దు పెట్టుకుని వదిలేశాడు భానుమూర్తి

''సారీ బ్రదర్ ! నాకు మూడ్ బాగాలేదు !''— అంటూ ఆ సోఫాలోనే వున్న దిండును తల క్రిందకు లాక్కుని పడుకున్నాడు

పద్మిని చిన్నబుచ్చుకుంది

మహామహా వాళ్లే మూడ్‌కోసం తన

దగ్గరకు వస్తూంటారు అలాంటిది కావాలని చేతిని అందిస్తే — మూడ్ లేదంటున్న భానుమూర్తి వైపు నిర్లక్ష్యంగా చూసింది

''పోన్లే డియర్ ! వాడిని ఒంటరిగా వదిలేద్దాం అప్పుడప్పుడు వాడంతే బుషీశ్వరుడయి పోతూంటాడు'' — రజాక్ లేచి, పద్మిని నడుం చుట్టూ చేయివేసి, ఆమె భుజంపై తలపెట్టుకుని, నెమ్మదిగా ఆమెను నడిపించుకుంటూ, పక్కనే వున్న బెడ్‌రూంలోకి వెళ్లి పోయాడు

బెడ్‌రూం గది తలుపులు మూసుకున్నాయి

కొన్ని క్షణాల తరువాత, ఆ గదికి పైనున్న వెంటిలేటర్స్ లోంచి మంద్ర స్థాయిలో పాశ్చాత్య సంగీతం వినిపించసాగింది

డ్రాయింగ్‌రూంలో పడుకున్న భానుమూర్తికి నిద్ర రావటం లేదు వుండి వుండి పక్కగదిలోంచి పద్మిని నవ్వులు వినిపిస్తున్నాయి

ఆడదాన్ని అనుభవించటం భానుమూర్తికి కొత్తేమీకాదు కానీ అప్పుడు మాత్రం అతనికెందుకో ఇష్టం లేక పోయింది అంతక్రితం ఎన్నోసార్లు డబ్బిచ్చి, మెహందీ బజార్లో అందాన్ని కొనుక్కొన్నాడు రజియా మాలినీ హేమంతీ డైసీ ఇంకా ఎందరో ! వాళ్ళూ పద్మినిలాగే అందంగా వుంటారు వాళ్లూ తనతో కలిసి త్రాగేవారు !

వాళ్ళందరిలోనూ మాలిని తనను ఎక్కువగా అభిమానించేది మాలిని పెద్ద అందగత్తె అని చెప్పటానికి వీల్లేకపోయినా, ఆమె అందం ఆమెది ! చామన ఛాయ రంగు విశాలమైన నుదురు చురుకైన కళ్లు అవే తనను బాగా ఆకట్టుకునేవి అంతకుమించి అమాయకమైన ఆమె మాటలు మరీమరీ వినాలని అనిపించేవి అందుకే తాను ఎక్కువగా మాలిని దగ్గరకు వెడుతూండేవాడు అక్కడున్న కాసేపూ ఎన్నోకబుర్లు చెప్పేది మాలిని

''నాతో వచ్చేస్తావా, పెళ్లి చేసుకుంటాను !'' — అడిగాడు ఓసారి

ఆ ప్రశ్నకు సమాధానంగా ఎంతోసేపు పగలబడి నవ్వేసింది మాలిని అలా నవ్వి నవ్వి చివరకు కళ్ళ నీళ్లు పెట్టుకుంది

తన పెదాలతోనే ఆ కన్నీటిని తుడిచాడప్పుడు

అంతే ! మళ్లీ తను ఆమె దగ్గరకు వెళ్ళలేదు

పక్కగదిలోనుంచి గాజుల చప్పుడూ, నవ్వుల నిట్టూర్పులూ — ఎంత వద్దనుకున్నా — భానుమూర్తి చెవిలోపడి —అతని ఆలోచనలను భంగ పరుస్తూనే వున్నాయి

ఆ సమయంలో అక్కడి వాతావరణమంతా కృత్రిమంగా కనిపించింది మనసంతా అల్లకల్లోలంగా వుంది తనకు ఇప్పుడు కావాల్సింది శారీరకమైన సుఖంకాదు మానసికశాంతి ! తనకు కావాల్సింది పెదాలపై కనిపించే తెచ్చికోలు నవ్వులు కాదు మనసు లోతుల్లోంచి వినిపించే నాలుగు మంచి మాటలు

మన మనసు తెలుసుకుని ఆ మనసులో మనసై — మసులుకునే మగువ కావాలి

అంటే తను పెళ్లి చేసుకోవాలి తప్పదు !!

7

పెళ్లి జరిగి పోయింది

ఊరికి దూరంగా చిన్నఇల్లు అద్దెకు తీసుకున్నాడు ఆ ఇల్లు అచ్చం ఒకనాటి తన ఇల్లులాగా అందంగావుంది ఇంటి ముందు 'గార్డెన్' వేసి అందులో రకరకాల పూల మొక్కలు నాటించాడు

భానుమూర్తి భార్య శాంతి అందంగా, అపరంజి బొమ్మలా వుంటుంది ఆమెలో తన తల్లి పోలికలున్నాయనుకునేవాడు పొద్దున్నగా వెళ్లి సాయంత్రం చీకటి పడేవేళకు తాను ఇంటికిరాగానే చిరునవ్వుతో ఎదురువచ్చి కాఫీ ఇచ్చేది ఆ రోజంతా తాను ఇంట్లో ఎలాగడిపిందీ వివరంగా చెప్పేది

రాత్రి భోజనం కాగానే, పేపరు చదువుకుంటూ, పడగ గదిలోని మంచం మీద కూర్చుంటే — శాంతివచ్చి తమలపాకులు చుట్టి ఇచ్చేది ఎర్రగా పండిన తన పెదాల మీద ముద్దు పెట్టుకునేది

ఆరోజు అలాగే తన పెదాలు ముద్దు పెట్టుకుంది

''మీ పెదాలు తియ్యగా వున్నాయి''— అంది శాంతి

''ఆ తియ్యదనాన్ని రుచి చూసినందుకు

నాకేం బహుమతిఇస్తావ్?'' – అడిగాడు భానుమూర్తి.

''అంతకంటే తియ్యని వార్త మీకు చెప్తాను!''– అతని గుండెలపై తల పెట్టుకుని, కుడిచేత్తో అతని చొక్కా గుండీలు తిప్పుతూ అంది.

''ఏమిటో?''

''అదే!''

''అంటే...?''

''అంటే...మీహోదా పెరుగుతోంది. మరో ఆరు నెలల్లో మీరు తండ్రి కా...''

ఆమెను పూర్తిగా చెప్పనివ్వలేదు... ఆమె పెదాలమీదా, నుదుటిమీదా, మెడమీదా, ముద్దులవర్షం కురిపించి ఉక్కిరి బిక్కిరి చేశాడు భానుమూర్తి.

మనకు అమ్మాయే పుడుతుంది!

మా అమ్మ పేరు పెట్టుకుందాం!' – కొన్ని క్షణాల తరువాత అన్నాడు

"కాదు మనకి బాబు పుడతాడు. అచ్చం మీలాగే వుంటాడు !"

శాంతి మాటలకు భానుమూర్తి ఉలిక్కిపడ్డాడు

'వద్దు శాంతీ! నాలాంటి కొడుకు మాత్రం వద్దు నాకొద్దు మా అమ్మలాంటి అమ్మాయే కావాలి!'–ఆమె గుండెల్లో తల దూర్చి – దగ్గరగా హత్తుకున్నాడు

పురిటికి అమ్మ పిలుచుకుని వెడుతుంది మిమ్మల్ని వదలి వెళ్ళాలంటే ఇప్పట్నుంచీ బెంగగా వుంది" –కలవరపాటుతో అంది శాంతి

ఆందోళనగా ఆమె కళ్ళల్లోకి చూశాడు

"వెళ్ళొద్దు శాంతీ! నిన్ను ఎక్కడికీ ఎప్పటికీ నిన్ను వదిలి ఒక్క రోజు కూడా నేను వుండలేను! ఈ ఎడారి జీవితంలో అమృతాన్ని కురిపించావ్ నన్ను వదిలి నువ్వు ఎక్కడికీ వెళ్ళకూడదు వెళ్ళనివ్వను! శాంతీ ఏమిటి శాంతీ! ఎక్కడికి వెళ్ళిపోతున్నావ్? శాంతీ! శాంతీ"

"అరె! ఏమిటి భాయ్ కలవరిస్తున్నావ్? అయినా శాంతీ - శాంతీ అంటూ ఇక్కడ ఏడుకుంటే మనశ్శాంతి దొరుకుతుందా? లే లే తెల్లారిపోయింది' –

ఉలిక్కిపడిన భానుమూర్తి తెల్లబోయిలేచి–రజాక్ ముఖంలోకి చూస్తూండిపోయాడు

ఏమిటి భానూ, అలా చూస్తున్నావ్? కలేమయినా వచ్చిందా?" మళ్ళీ అడిగాడు రజాక్

'బహుశా ఏ పీడకలో వచ్చి వుంటుంది' – పమిట సవరించుకుంటూ వ్యంగ్యంగా అంది పద్మిని

అంత బద్ధకంలోనూ – ఆ మాటలు విన్న భానుమూర్తికి అరికాలు మంట నెత్తికెక్కింది తన సుందర స్వప్నానికి 'పీడకల' అని పేరు పెట్టినందుకు ఆమె చెంపలు రెండూ వాయించాలని అనిపించింది ఆ మాటకొస్తే ఆ ఇల్లూ, ఆమె బ్రతుకూ, ఓ పీడకల అని చెప్పాలనిపించింది

అనుభూతీ - అనుబంధం

కానీ ఏమీ చెప్పలేక–ఏమీ చేయలేక రజాక్‌ను అనుసరించాడు

8

"జీవన్‌లాల్ నగల దుకాణంలో గుమాస్తాగా పని చేస్తున్న వెంకట్రావ్ నవంబర్ ఇరవై ఆరోతేదీ సాయంత్రం అయిదు గంటల వేళ, విజయవాడ రోడ్డు మీద కారులో వెడుతూండగా, అతన్ని అటకాయించి, బెదిరించి, అతని దగ్గరున్న సొమ్మును దొంగిలించాలనే ప్రయత్నంలో విఫలుడై, తనపై ఎదురు తిరిగిన వెంకట్రావును కత్తితో పొడిచి హత్య చేసిన నేరానికి, రజాక్‌ను హంతకుడిగా పరిగణించి, యావజ్జీవ కారాగార శిక్ష విధించటమైనది! ఈ ప్రయత్నంలో అతనితో చేతులు కలిపిన అతని సహచరుడు భానుమూర్తికి – టాక్సీ డ్రైవర్ సులేమాన్‌కి ఆరేసి నెలలు కఠిన శిక్ష విధించటమైనది" తీర్పు చెప్పేసి, జడ్జీ తన ఛాంబర్స్‌లోకి వెళ్ళిపోగానే కోర్టు హాలులో కలకలం బయల్దేరింది

ఈపని ఎందుకు చేశావ్ బేటా?' అంటూ చాంద్‌బీబీ వచ్చి రజాక్‌ను కౌగలించుకుని ఏడ్చింది

భానుమూర్తి నిర్వికారంగా ఓసారి కోర్టు హాలంతా పరికించి చూశాడు దూరంనించి అక్కాబావా తన వద్దకు వస్తూండటం గమనించాడు

కేసు కోర్టులో నడుస్తున్నంత కాలం, బావ కోర్టుకు రావటం భానుమూర్తి చూస్తూనే వున్నాడు ఆ రోజున తీర్పు వినటానికి అక్కకూడా వచ్చిందన్న మాట ఆ యావజ్జీవ శిక్ష తనకూ విధించివుంటే అక్క ఎంతగానో సంతోషించి వుండేదేమో అనుకున్నాడు

'ఏమైనా అక్కా బావా తన దగ్గరకు వచ్చి–ఎటువంటి భావాల్నీ వాళ్ళు ప్రదర్శించకూడదు వాళ్ళ చూపుల్ని తాను భరించలేడు ఈ లోగానే తనను బయటకు తీసుకుని వెళ్ళిపోతే బాగుండును!" ఎటో చూస్తూ అనుకున్నాడు భానుమూర్తి

అనుకున్నట్టుగానే జరిగింది

జనాన్ని తప్పించుకుని, వాళ్ళు వస్తూండగానే – భానుమూర్తిని పోలీసులు వ్యానులో ఎక్కించారు

వ్యాన్ కదిలిన తరువాత, తృప్తిగా నిట్టూర్చి బయటకు చూశాడు అక్కయ్య ఏడుస్తూంటే బావ ఓదారుస్తున్న దృశ్యం కనిపించింది భానుమూర్తి కళ్ళు ద్రవించాయి

జైలు వాతావరణమంతా భయంకరంగా కనిపించింది చుట్టూ ఎత్తైన గోడలతో – మధ్య విశాలమైన ఆవరణలో– రకరకాల మనుష్యులతో – ఆ సెంట్రల్ జైలు మరో చిన్నసైజు ప్రపంచంలా కనిపించింది

ఒకసారి పిక్‌పాకెట్ కేసులో దొరికిపోయినప్పుడు – చార్మినార్ పోలీసు స్టేషన్లో అయిదు రోజులు రిమాండ్‌లో వున్నాడు మరోసారి దొంగ బంగారం అమ్మే ప్రయత్నంలో పట్టుబడ్డప్పుడు మూడు వారాలు శిక్షపడితే – ఆ మూడు

కాదు ప్రతీదీ.

గేయాలా? కాదు అవిగాయాలు!
దిగజారిన కవితా పతి రూపాలు
చిక్కి సోలిన కళామతల్లి శేషశల్యాలు
పాఠకుల పూర్వజన్మ పాపాలు

ఎన్నో పండుగలు – పర్వదినాలు
మరెన్నో జయంతులు – వర్ధంతులు
అన్నీ అవకాశాలు – వ్రాయచ్చు ఎన్నెన్నో
గేయాలు


లేదు సమాజానికి వాటి అవసరాలు

ప్రాసలకోసం వ్యర్థ ప్రయాసలు
విచిత్ర పదజాల గారడీలు
కావు అవిపాఠకులకు అర్థాలు
అందుకోసం రచయితకు ఉత్తరాలు

గేయాలలోని ఆశయాలు
కాగితాల పూలమాలలు
గగన కుసుమాల తోరణాలు
జీవితపథంలో ఎండమావులు

ఎందరో గేయరచనా స్రష్టలు
అందరికీ వందనాలు
కాదేదీ రచన కనర్హం
కాదు ప్రతీదీ చదువుట కర్హం

– ప్రీఫ్ మాన్




తమ పిల్లల పౌష్టిక ఆహారం
గురించి తల్లులు బాధపడుతుంటారు.

అయితే సుచిత్రకు ఆ చింత లేదు...

"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని
నాకు తెలుసు.

మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"





"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక సారకం.
పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా
దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి
నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మా కుటుంబ
సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు
ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను.
మీకు సిఫార్సు చేస్తున్నాను."



హార్లిక్స్
మంచి పుష్టికరమైనది.

Hx-6082 Tel

పాలియెస్టర్-ఊలు సూటింగ్స్ రకరకాల మిశ్రమాలలో లభిస్తాయి.
వీటిలో ఒక రకం 70:30.
ఈ 70:30 పాలియెస్టర్-ఊలు కలయికతో
విమల్ ఒక అసమాన్యమైన సూటింగ్‌ను తయారు చేసింది.





'మాయదారి కృష్ణుడు'లో రతి, సుజాత, రజనీకాంత్

సినిమా విశేషాలు

—జి.వి.జి

శ్రీ లక్ష్మీ ఆర్ట్ క్రియేషన్స్


టి కృష్ణ దర్శకత్వంలో జూలై 20 నుంచి హైదరాబాద్ భాగ్యనగర్ స్టూడియోలో ప్రారంభమయ్యే చిత్రంలో శరత్‌బాబు, మంజుభార్గవి, నూతన్‌ప్రసాద్, పుష్పలత, నాగేష్, మనోరమ ఆదిగా గలవారుంటారు ఎస్ రాజేశ్వరరావు కుమారుడు సాలూరి బాబు సంగీత మిస్తారు పి ఎల్వరాజ్ ఛాయాగ్రాహకుడు పుండరీకం సమర్పణలో రవీంద్ర నిర్మాత



'మదన మంజరి'లో రంగనాథ్, విజయలక్ష్మి

మానవుడు మహనీయుడు

ప్రముఖ దర్శక నిర్మాత పి పుల్లయ్య 70వ జన్మదినోత్సవ సందర్భాన వారి కెమెరా స్విచ్ ఆన్, వారి శ్రీమతి శాంతకుమారి తొలి క్లాప్‌తో మే 2న ఉషశ్రీ వారి "మానవుడు మహనీయుడు" చిత్రం ప్రారంభమైంది శోభన్‌బాబు, సుజాత, రీనా నూతన్‌ప్రసాద్, రాళ్ళపల్లి, చంద్రమౌళి, రంగా, జయవిజయ, లక్ష్మీకళ, ఝాన్సి, జయమాలిని పాత్రధారులు ఉషశ్రీ కథ, స్క్రీన్‌ప్లేకు పరుచూరి సంభాషణల కర్త చక్రవర్తి స్వరకల్పనలో సి నారాయణ రెడ్డి, ఉషశ్రీ, పరుచూరి గోపాలకృష్ణ గీతాలు రాశారు జె సత్యనారాయణ ఛాయాగ్రాహకుడు అంకిరెడ్డి కూర్పు, శాయికుమార్ శిల్పం, సారథి ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు పి సత్యనారాయణ, సుధీర్‌కుమార్ అగర్వాల్ సహ నిర్మాతలు మన్నె రాధాకృష్ణ సహకార దర్శకుడు పి జె ప్రభాకర రెడ్డి, కైలాశ్‌చంద్రఅగర్వాల్ నిర్మాతలు "మే 20 నుంచి జూన్ 20 వరకు జరిగే రెండవ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు డైరెక్టర్ పి చంద్రశేఖరరెడ్డి



'సీతారాములు'లో కృష్ణంరాజు, జయప్రద

సినిమా

నాగమల్లిలో తప్పుల తమాషా

క్లీనర్ గవ్రరాజు (రాళ్ళపల్లి) మారుకేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు నాగరాజు రూపంలో ఉన్న మోహన్ (చంద్రమోహన్) పక్కనున్న మల్లి (మల్లిక)ని తినేసేట్లు చూస్తున్నాడు గవ్రరాజును ఎలాగైనా బయటకు పంపాలని "ఆకలేం మొహం తిరుగుతున్నాది ఏ హోటల్‌కైనా యెల్లి కూడట్టుకు రాకూడదంట్రా?" అన్నాడు

'ఆకలేస్తున్నదా? చెప్పవేం? బెండా చెట్టు కాడ నా కాతా హోటలుండాది ఆడకెల్లి అన్నం కట్టించుకొత్తా. శానాదూరం లేటవుద్దిమరి!" అంటూ గవ్రరాజు బయటకు పరుగెత్తాడు

మోహన్ తృప్తిగా నిశ్వాస వదిలి, మల్లి దగ్గరికి వచ్చి, ఆమె చెయ్యి పట్టుకున్నాడు మల్లి ఆనందం పట్టలేక "అసలిదంతా కలా — నిజమా అనిపిస్తున్నాది, నాగులూ! మల్లి నిన్నిలా కలుస్తా ననుకోలేదు," అంది

ఇంతలోనే పానకంలో పుడకలా గవ్రరాజు ఓ గిన్నెతో పరుగున వచ్చాడు "అదృష్టవంతుడివిరా, బావా! పక్క సుమ్మంకాడ గాబ్రియేల్ గాడున్నాడు యిట్టా బువ్వకోసం యెడతన్నానంటే ఆడింటో కూడు యిచ్చాడు కాసింత పాసిపోయిందనుకో ఉల్లిపాయ ముక్క, మిరపకాయ నంజుకొని లాగించు!" అంటూ మూడు గిన్నెల్లో వేసి, మోహన్ ముందుకు తోశాడు దాన్ని చూస్తూనే మోహన్ డోక్కోబోయాడు తమాషా ఏమిటంటే నాగరాజు రూపంలో ఉన్నది మోహన్ అని మల్లికి గాని, గవ్రరాజుకిగాని తెలీదు అందుకే మిరపకాయ కొరుకుతూ అబగా అన్నం జుర్రేస్తున్న గవ్రరాజు "మల్లీ! ఆ దొంగనాకొడుకు నిన్నట్టు కెల్లి బాధ పెట్టాడా? ఆదేనే ఆ సిన్నాంయిరో — యెదవ నాయాలు!" అన్నాడు

'కేటుగాడు'లో మోహన్‌బాబు, సీమ

తనను! తిట్టడం భరించలేక మోహన్ 'గవ్రరాజూ! ఎదవ అని ఆపేయ్! నాయాలంటూ అనమాక పక్కన ఆడకూతురుండాది," అన్నాడు

గవ్రరాజు ఊరుకుంటాడేమిటి? "ఎన్ని గుండెలు ఆ ముచ్చునాయాలికి!" అన్నాడు

"ఇంక వాడ ఊసు ఎత్తమాక, గవ్రరాజూ!" మోహన్ అదోలా మొహం పెట్టాడు

"బచ్చానాయాలు!"

"మాట మాటకీ తిట్టమాక!" మోహన్ ఎంతో బాధతో అన్నాడు

గవ్రరాజు గిన్నె నాకుతూ, "ఏమైనా — మల్లిని సూడగానే నా కడుపు నిండిపోనాది ఇదీ లాగించు," అంటూ తన గిన్నెలోంచి కాస్త తీసి ఎంగిలి చేత్తో వేశాడు మోహన్ ఎంత చెప్పినా వినకుండా నోట్లో కూడా కుక్కాడు మోహన్ కక్కుకొని, ఆముదం తాగిన వాడిలా మొహం పెట్టాడు అతన్ని చూసి మల్లి, గవ్రరాజు తృప్తిగా నవ్వుకున్నారు

డి భాస్కరవర్మ నిర్మించే వి ఆర్ ఇంటర్నేషనల్ వారి "నాగమల్లి" చిత్రానికి దేవదాస్ కనకాల దర్శకుడు

రామినేని కొత్త చిత్రం

"నీడ" వంటి ప్రయోజనాత్మక, ప్రయోగాత్మక చిత్రాన్ని అందించిన రామినేని సాంబశివరావు మే 24న ప్రారంభించే కొత్త చిత్రాన్ని దాసరి నారాయణరావు సమర్పిస్తూ, స్క్రీన్‌ప్లే — మాటలు సమకూరుస్తారు సాహిత్య అకాడమీ అవార్డు పొందిన వాసిరెడ్డి సీతాదేవి నవల "ఉరిత్రాడు" ఆధారంగా తయారయ్యే ఈ చిత్రంలో మురళీమోహన్, సుజాత, సంగీత, మోహన్‌బాబు, ఈశ్వరరావు, రాజ్‌బాబు, షహీదా, లక్ష్మిచిత్ర, నిర్మల నటిస్తారు దాసరి, వేటూరి, ఉత్పల సత్యనారాయణాచార్య గీతాలు రాస్తారు కత్తుల శ్రీహరి, బాలు, శ్రీనివాసరాజు సాంకేతిక సహకారంతో దుర్గా నాగేశ్వరరావు దర్శకుడు జి కుమారబాబు, జి వి ఎస్ ఎల్ కాంతారావు సహ నిర్మాతలు "జూన్ నుంచి ఆగస్టు వరకు జరిగే మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తయి, సెప్టెంబర్‌లో విడుదలవుతుంది," అన్నారు రామినేని

చేసిన బాసలు

శోభన్‌బాబు, జయప్రద, మురళీమోహన్‌లతో కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో సుందర్‌లాల్ నహాతా సమర్పించే శ్రీకాంత్ పిక్చర్స్ తాజా చిత్రం పేరును "చేసిన బాసలు"గా స్థిరపరిచారు అనంతరం యద్దనపూడి సులోచనారాణి నవల "గిరిజా కల్యాణం"ను అక్టోబర్ — డిసెంబర్‌ల మధ్య నిర్మించనున్నట్లు నిర్మాత శ్రీకాంత్ పటేల్ తెలిపారు





'చేసిన బాసలు'లో జయప్రద, శోభన్‌బాబు, మురళీమోహన్



'కోడళ్లొస్తున్నారు జాగ్రత్త'లో శ్రీధర్, శారద, ఈశ్వరరావు

సినిమా

శంభు ఆర్ట్ పిక్చర్స్

"నమ్మినబంటు" చిత్రం నిర్మించిన యార్లగడ్డ వెంకన్నచౌదరి చాలాకాలం తర్వాత సమర్పించే చిత్రానికి మే 7 ఉదయం తొలి పాట ధ్వనిముద్రిక చేయబడింది. కృష్ణ, శ్రీదేవి, శ్రీధర్, సత్యనారాయణ, నాగభూషణం, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, ప్రీకవ్, ఎస్. వరలక్ష్మి, కాకినాడ శ్యామల, మమత పాల్గొంటారు. కలవకొలను సదానంద్ కథకు ఎస్. కాశీవిశ్వనాథ్ మాటలు రాస్తున్నారు. కొసరాజు, వేటూరి గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, పీరప్ప కూర్పుతో వై. శంభుప్రసాద్ నిర్మాత. "జూలై 1 నుంచి 10 వరకు ఔట్‌డోర్ షూటింగ్ ఉంటుంది. ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో మద్రాసులో జరిగే షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుంది," అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కట్టా సుబ్బారావు.



కాళి షూటింగ్‌లో రజనీకాంత్ ఛాలెంజ్!


ఊటీలో "కాళి" ఔట్‌డోర్ షూటింగ్... విరామ సమయంలో "మీరు ఒక రోజంతా సిగరెట్ కాల్చకుండా ఉండగలరా?" అని డైరెక్టర్ ఐ. వి. శశి అడిగితే, "వందరూపాయలు పందెం కాస్తారా?" అన్నాడు రజని. "ఓ–కే!" అన్నాడు శశి. అంతేకాదు, రజని దృష్టిని సిగరెట్ వైపు మళ్ళించడానికి శశి ఎంతో తాపత్రయ పడ్డాడు. కాని, రజని మనో నిగ్రహం ఇంతా అంతా కాదు. మర్నాటి ఉదయం వరకు సిగరెట్ ముట్టుకోలేదు. శశి వంద రూపాయలను ఇవ్వక తప్పలేదు.

సుజాత ఫిలిమ్స్ (ప్రై) లిమిటెడ్ సమర్పించే "కాళి" సినిమాస్కోప్ వర్ణ చిత్రంలో చిరంజీవి, సత్యనారాయణ, సీమ, జయలక్ష్మి ముఖ్య భూమికలు నిర్వహించారు. గొల్లపూడి రచయిత. ఇళయరాజా సంగీత దర్శకుడు.



'కొంటెమొగుడు – పెంకి పెళ్లాం'లో చంద్రమోహన్, ప్రభ

భక్త జనకోటికి ముక్తి ప్రదాయకం! ప్రేక్షక జనరంజకం నవరస యుక్తం!!



అతి సొగసైన
అతి నిరాడంబరమైన

రాజ్‌కమల్

కాటన్ ప్రింటెడ్ చీరలు

అందమైన రంగులలో
ఆకర్షణీయమైన డిజైన్లలో

అన్ని ముఖ్య షోరూంలలో లభించును



RAJKAMAL







దక్షిణ భారత ఏజంట్:
బాబులాల్ శివశంకర్ ఏజన్సీస్, ఇందర్‌బాగ్, సుల్తాన్ బజార్ హైదరాబాదు(ఆం.ప్ర) ఫోన్: 45950



'పెట్టాలున్నారు జాగ్రత్త'లో శ్రీదేవి, కృష్ణ

సినిమా

"యువతరం కదిలింది"

మాదాల రంగారావు కథ, నిర్మాణ సారథ్యంలో నవతరం పిక్చర్స్‌వారి పై చిత్రం 'మేడే' నాడు ఒంగోలులో నిరాడంబరంగా ప్రారంభమైంది. మురళీమోహన్, రంగనాథ్, ఎం. రంగారావు, రామకృష్ణ, నారాయణరావు, ఎం. పి. ప్రసాద్, సాయిచంద్, సాక్షి రంగారావు, బోసుబాబు, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, రవికుమార్, నర్రా వెంకటేశ్వర్లు, చలపతిరావు, వల్లం నరసింహారావు, కె. విజయ, రమాప్రభ, లక్ష్మీచిత్ర, టమేటోలక్ష్మి, జయశీల వగైరా నటవర్గం. సంభాషణలు : నవతరం యూనిట్. తాతినేని చలపతిరావు, మోహన్‌కృష్ణ – సుబ్రహ్మణ్యం, రంగారావు, నాయని మహేశ్వరరావు, గోపి, రాధాకృష్ణ, రాజా, మహేష్, వలి వగైరా సాంకేతికవర్గంతో మాదాల కోదండరామయ్య నిర్మాత. "మే నెలాఖరుకే షూటింగ్ పూర్తవుతుంది. ఆగస్టు 15 విడుదల," అన్నారు మాదాల రంగారావు.

ఇరుగు - పొరుగు

★ రాఖీ తన తమ్ముడు నిర్మించే "తాఖత్" చిత్రానికి లతామంగేష్కర్ ప్రోద్బలంతో ఒక పాట పాడింది.

★ అలనాటి నర్తకి జయకుమారి "మున్నూరి కాలత్తిలే" అనే తమిళ చిత్రాన్ని నిర్మిస్తోంది.


★ నటి సత్యకళ "తనిమరమ్" అనే తమిళ చిత్రంలో ఓ వంక నటిస్తూ, మరోవంక ఆ చిత్ర దర్శకుడు దొరైకి అసిస్టెంట్‌గానూ పనిచేస్తోంది. డైరెక్టర్ దొరై అసలు పేరు జేమ్స్ ఫ్రెడరిక్ సెల్వదొరై.

★ "లారీ డ్రయివర్" తెలుగు చిత్రం ఆధారంగా నటి పుష్పలత తమిళంలో "లారీ డ్రయివర్ రాజా" అనే చిత్రం తీస్తోంది. అందులో శివాజీగణేశన్, శ్రీప్రియతోపాటు 'శంకరాభరణం' రాజ్యలక్ష్మి నటిస్తోంది.

★ ఈ మార్చి నెలలో దీప మేజర్ అయింది. ఇటుపైన కాంట్రాక్టులమీద ఆమే సంతకాలు పెట్టొచ్చు. ఇంతకుముందు ఆమె అమ్మ సంతకాలు పెట్టేది.

★ మన్‌మోహన్ దేశాయ్ చిత్రం "పర్వరిష్"లో అమితాబ్‌బచ్చన్ కొడుకుగా ప్రాణ్ నటిస్తున్నాడు. ఇందుకోసం అమితాబ్ బచ్చన్ క్రాపులా ప్రాణ్‌కు విగ్గు పెట్టారు. ఇంకో తమాషా ఏమిటంటే, ప్రాణ్‌కు ఒక కొడుకు పుడతాడు ఈ చిత్రంలో. ఈ పాత్రను కూడా అమితాబ్ ధరిస్తున్నాడు.

మీ ముఖ వర్ఛస్సుకు
నూతన శోభ!









రెమి®
జాస్మిన్ టెండర్
టాల్కం పౌడర్లు

SUVARNA

సినిమా

ఇరుగు - పొరుగు

★ "మరోండా" తర్వాత ఇంకో నాలుగేళ్ళ వరకు జరీనా వహాబ్‌తో నటించ కూడదనే నిర్ణయానికి వచ్చారు అమోల్ పాలేకర్ తామిద్దరూ తక్కువ వ్యవధిలో మళ్ళీ కలిసి పదే పదే నటిస్తూంటే ప్రేక్షకులకు బోర్ కొట్టవచ్చని వాళ్ళిద్దరి అభిప్రాయం అందుకే "ఫుట్‌పాత్"లో తన సరసన నాయికగా బుక్ అయిన జరీనా వహాబ్‌ను తప్పుకోమని చెప్పి, ఆమె స్థానే తాళ్ళూరి రామేశ్వరిని బుక్ చేయించాడు

★ నేపథ్య గాయకుడు జేసుదాస్ మలయాళంలో ఒక సంగీత ప్రధానమైన చిత్రాన్ని నిర్మిస్తున్నాడు కథ, మాటలు, పాటలు, సంగీత దర్శకత్వం అంతా అతనే

★ సీమ తర్వాత నటి అయిన మరో నర్తకి విజయమాలిని

★ విలన్ నంబియార్‌కు ఇప్పుడు తమిళ చిత్రాలు తగ్గాయి అందుచేత, తన స్వరాష్ట్రమైన కేరళలో కొన్ని మలయాళ చిత్రాల్లో నటిస్తున్నాడు

★ తమిళ హీరో జై శంకర్‌కు బుక్కింగ్‌లు తక్కువయ్యాయి ఎ వి ఎం సంస్థ నిర్మించే "మురట్టు కాళి" అనే తమిళ చిత్రంలో తొలి సారిగా విలన్‌గా నటిస్తున్నాడు ఈ చిత్రంలో రజనీకాంత్ హీరో

★ భారతీ రాజా దర్శకత్వం వహించే ప్రతి చిత్రంలోనూ ఏదైనా పువ్వుగురించి ఒక పాట తప్పకుండా ఉండి తీరుతుంది

★ సంగీత దర్శకుడు ఇళయరాజా ఒక రికార్డింగ్ థియేటర్ నిర్మించే ప్రయత్నంలో ఉన్నాడు.




'గురు' లో శ్రీదేవి

'గోం వాగమ్మ'లో కవిత







ధర్మ చక్రం'లో జయమాలిని, ప్రభాకరరెడ్డి

సినిమా

కదలి వచ్చిన కనకదుర్గలో ఎర్ర పట్టు దుర్మార్గం

అందంగా అలంకరించబడి ఉన్నగది కాషాయ అంగరకాలో, గడ్డం మీసాలతో నిలబడి ఉన్నాడు హరిహరస్వామి (మాతవ్‌ప్రసాద్) అదరాబాదరాగా రొప్పుతూ రోజుతూ వచ్చిన రామలింగం (అల్లు) రహస్యంగా ఏదో చెప్పగానే, స్వామి చివాలున లేచి, "మూర్ఖుడా! మరి ఈ విషయం నిన్ననే ఎందుకు చెప్పలేదూ?" అన్నారు

'పొద్దు పోయింది, స్వామీ! తీరా వస్తే, తమరు పూజలో ఉంటారేమో అని రాలేదు కాని, స్వామీ! నాదో చిన్నడౌటు. బండకింద పడి చచ్చిన దుర్గ, దయ్యమెందుకు కాకూడదూ?'

"దయ్యమూ కాదు, భూతమూకాదు నీ తెలివితక్కువతనం ఆ బండనెత్తి కంగారులో పక్కనేసుంటావ్'

"మరి, అరిచింది కదా, స్వామీ?"

"అదిరి పడుంటుంది కేకవిని, చచ్చిందను కున్నావ్, మూర్ఖా!"

"నేను మూర్ఖుడ్నే, స్వామీ! కాని, మన నగతి వాళ్ళ అమ్మా నాన్నకి ఎందుకు చెప్పలేదూ అని?"

"అది నా మహిమరా!"

"మీ మహిమే అయితే, నాకీ తిప్పలెందుకు, స్వామీ? మీ మహిమతో దాన్ని కాస్త చంపెయ్యకూడదూ?" అని రామలింగం అనేసరికి చురచుర చూశాడు హరిహరస్వామి.

కె ఎస్ రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ప్రకాష్ నిర్మించే సురేఖా ఎంటర్‌ప్రైజెస్ "కదలి వచ్చిన కనకదుర్గ" కరుణరసాత్మక భక్తి ప్రధాన చిత్రం సగానికి పైగా పూర్తయింది ప్రసాద్‌బాబు, రమణమూర్తి, పద్మనాభం, సాక్షిరంగారావు, సూర్యకాంతం, జయవిజయ, బేబీ జయశాంతి ముఖ్య పాత్రధారులు పేరాల, శ్యాం, ఎస్ ఎస్ లాల్, పార్థ సారధి, బి కంద స్వామి, బి ఎస్ కృష్ణ, ఎస్ పి రంగారావు తెరవెనుక కృషి చేస్తున్నారు

దీపక్ ఇంటర్నేషనల్ కొత్త చిత్రం

"మారి" హింది చిత్రం ఆధారంగా జగన్మోహనరావు, త్రినాధరావు నిర్మించే చిత్రంలో జయప్రద సోదరుడు విజయ్ సరసన రతి నాయిక "జూన్ నెలలో కాశ్మీర్‌లో షూటింగ్ ప్రారంభమై, అక్కడే ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది," అన్నారు ఇంద్రాణి ఆర్ట్ పిక్చర్స్ పతాకంలో ఈ చిత్రాన్ని సమర్పించే - రామకృష్ణ భమిడిపాటి మాటలు, వేటూరి పాటలు రాస్తున్నారు లక్ష్మణ్‌గోరే ఛాయాగ్రాహకుడు



'నామొగుడు బ్రహ్మచారి'లో ఒక దృశ్యం







అధిక దిగుబడి ప్రతి పైరునుండి ప్రతి సారి పొందాలంటె మీ భూమిలో సారం అధికంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.


మీ భూసారం అధిక స్థాయిలో ఉండేందుకు ఈ క్రింది పద్ధతులు అవలంభించండి.

1. సిఫార్సు ప్రకారం నత్రజని, భాస్వరం, పొటాసియంలను విజయ్ ఎరువుల ద్వారా అందించండి.

మోతాదు (ఎకరాకు కిలోలలో)

పైరు	దుక్కిలో విజయ్ 24-24-0	పైరుపై విజయ్ యూరియా
అధిక దిగుబడి వరి	100	50
దేశవాళీ వరి	50	25
హైబ్రిడ్ రకాలు		
జొన్న, రాగి, సజ్జ — నీటిపాగు	75	50
జొన్న, రాగి, సజ్జ — వర్షాధారం	50	25





నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులను తయారుచేయువారు
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

2. అధిక దిగుబడులకు విజయ్ ఎరువులను సరిఅయిన సమయానికి సరిఅయిన పద్ధతిలో వేయండి.
3. పశువుల పెంట, చెత్త చెదారాలను భద్రపరచిపొలంలో కలుపు దున్నండి..

ఇంకా వివరాలు కావలిస్తే ఈ క్రింది చిరునామా నుండి పుస్తకాలు తెప్పించుకొని తెలుసుకోండి



ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, గాంధీనగర్.
హైదరాబాదు-500 028





MFL-2283



'ఇల్లే స్వర్గం'లో చంద్రమోహన్, రోజారమణి

సీతారాములులో సీతాదేవి నీతులు

మహిళా మండలి సభ్యురాండ్రు అనాథాశ్రమం సహాయార్థం చందాకోసం సీతాదేవి (జయప్రద) ఇంటికి వచ్చారు ఆరోజునే విదేశాల నుంచి వచ్చిన సీతాదేవి, వాళ్ళను తర్వాత వచ్చి కలవమంది

'అలా కాదు, మేము చాలా బిజీ అండీ ఎప్పుడు ఇంటికే రెండు సార్లు రావాలంటే చాలా కష్టం పైగా, మేము ఉదయం ఆరుగంటలకే ఇల్లు విడిచిపెడతాం తిరిగి ఇళ్ళకు చేరేది రాత్రి పదిగంటలకే,'' అని ఒక మహిళ చెప్పింది

సీత విస్మయంగా చూసింది ''ఇలా తిరగడం మీ భర్తలకు, పిల్లలకు ఇబ్బంది కదా ?''

''ఇబ్బందేముంది ? మా భర్తలు వాళ్ళ వాళ్ళ పనులు వాళ్ళే చూసుకుంటారు పిల్లల్ని ఆయా చూసుకుంటుంది వంటపని, ఇంటిపని — కుక్, ఆగారాలు చూసుకుంటారు,'' అంది మరొకామె

'మీరు మాత్రం దేశంమీద బలాదూరుగా తిరుగుతూంటారు'' అంది సీత

మహిళలు కోపంగా ''యు ఆర్ ఇన్‌సల్టింగ్ అజ్ !'' అన్నారు

''యస్ ఆడది పెళ్ళి చేసుకునేది కాపురం చెయ్యడానికి సాయంత్రమయ్యేసరికి భార్య కళ్ళు భర్త కోసం ఎలా ఎదురు చూస్తూంటాయో — అలాగే ఇంట్లో అడుగుపెట్టగానే భర్త కళ్ళు భార్యకోసం ఎదురు చూస్తూంటాయి వెయ్యి మంది ఆయాలు తినిపించినా — తల్లి చేతో పెట్టిన ముద్దే బిడ్డకు తిండి భర్తను, పిల్లల్ని అనాథలుగా వదిలేసి, మీరు మాత్రం అనాథసేవ

'ఆశాదీపాలు'లో సత్యేంద్రకుమార్, జయంతి



చేయడానికి బయలుదేరారు ఆడది దేశానికి ప్రధాన మంత్రే కావచ్చు కాని, భర్తకు మాత్రం భార్యే, పిల్లలకు మాత్రం తల్లే అదే ఆడదానికి అర్థం '' అని హితవు చెప్పాక ''ప్లీజ్ గెట్ అవుట్ '' అంది సీత

తలలొంచుకొని మహిళామండలి వాళ్ళు వెళ్ళిపోయారు

దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో కృష్ణంరాజు నటిస్తూ, సమర్పించే జయకృష్ణ మూవీస్ ''సీతారాములు'' చిత్రంలో సత్యనారాయణ, మోహన్‌బాబు, అల్లురామలింగయ్య కె వి చలం, సుకుమారి, జయమాలిని, మోహిని తక్కిన ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు సత్యం, వి ఎస్ ఆర్ స్వామి, జి జి కృష్ణారావు, భాస్కరరాజు, గమిడి కనకేశ్వరరావు, రేలంగి నరసింహారావు, ఎం రామారావు ప్రభృతి సాంకేతిక వర్గంతో జయకృష్ణ నిర్మాత


"గీతాంజలి"


లత్రప్రియా ఆర్ట్స్‌వారి పై చిత్రం జూన్‌లో ఔట్‌డోర్‌లో ప్రారంభమై, ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుందని అన్నారు నిర్మాత బొడ్డపాటి కోటిరెడ్డి చంద్రమోహన్ హీరో మోదుకూరి జాన్సన్, జి కె వెంకటేశ్, కె ఎస్ ప్రసాద్, వేటూరి, జాలాది, దిలీప్ సింగ్, ఉమాశంకర్, జి ప్రసాద్, నరసింహారావు, పావప్ప బ్రహ్మజీ ప్రభృతి సాంకేతికవర్గంతో గూనా నాగేంద్రప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తారు


తండ్రీ తనయుల తమాషా


కమలహాసన్ ఇటీవల ఔట్‌డోర్ షూటింగ్‌కు మధురకు వెళ్ళాడు అక్కడతను బస చేసిన టూరిస్ట్ హోమ్ ముందు వందలాది అభిమానులు గుమిగూడారు కమల్ ఆటోగ్రాఫ్ కోసం కొంత మంది యువతులు వేచి ఉన్నారని తెలిసి కమల్ తండ్రి అబ్బాయి ఇప్పుడే ఎండలో పనిచేసి వచ్చి, అలసిపోయి, అదమరచి నిద్రోతున్నాడు వాడ్ని లేపటానికి నా మనసొప్పడం లేదు ఓ రెండు గంటలయ్యాక రండి !'' అని చెప్తే, అందరూ వెళ్ళిపోయారు గాని, ఒక అమ్మాయి మాత్రం అక్కడే ఉండిపోయింది ''ఈ నా ఆటోగ్రాఫ్ పుస్తకంలో 'కమల్' అని మూడక్షరాలు కనిపిస్తే చాలు — మురిసిపోతూ వెళ్ళిపోతాను,'' అంటూ బుక్‌ను అందించింది ''అంతేకదా ?'' అంటూ కమల్ తండ్రి ఆ బుక్‌ను లోపలికి తీసుకెళ్ళి, ఒక పేజీలో 'కమల్' అని రాసి తీసుకొచ్చి, ఆ అమ్మాయికి అందజేశారు ఆ అమ్మాయి ఆనందోద్రేకంతో థాంక్స్ చెప్పి వెళ్ళిపోయింది ఆ తర్వాత ఈ విషయం తెలిసిన కమల్ ''చదువుకునే రోజుల్లో నా ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో నాన్నగారి సంతకాన్ని నేను ఫోర్జరీ చేసేవాడ్ని ఇప్పుడు ఆ ఆటోగ్రాఫ్ పుస్తకంలో మానాన్న నా సంతకం పెట్టేశారు !'' అని విరగబడి నవ్వాడట ●


(గత సంచిక తరువాయి)




















[ఇంకా ఉంది]



హిమవంతరావు చురుగ్గా వుంటాడు. ఎదుటి వారిని వశం చేసుకునేలా మాట్లాడగలడు. గ్రాం. ఎ. ఫస్ట్‌క్లాసులో ప్యాసయ్యి విశ్రాంతి తీసుకుంటున్నాడు. అంటే నిరుద్యోగి అన్నమాట ఓపిక గలవాడే కాబట్టి వేడు యాబైవరో యింటర్వ్యూకి హాజరవుతున్నాడు మరి.

ఇంటర్వ్యూ జరిగే చోటుకి గంట ముందుగానే హిమవంతరావు చేరుకున్నాడు. రావలసిన నలభైమంది వచ్చేశారు. అందరూ పరిచయం చేసుకుంటూ చెట్ల క్రింద, వరండాల లోను కాలక్షేపం చేస్తున్నారు.

హిమవంతరావు కొత్త లేకుండా అందర్నీ పలకరించాడు. జోకులేసి నవ్వించాడు. ఒక్కొక్కరు యిప్పటికెన్ని యింటర్వ్యూలకి వెళ్లారో, ఏం చదివారో తెలుసుకున్నాడు. ఈ వుద్యోగం తప్పకుండా వస్తుందని అందరికి ఆశ పెట్టాడు. ఓ అరగంటలో హిమవంతరావు గ్రహించింది...

తనకంటె ఎక్కువ అర్హత వున్నది కామేశంకి.

వున్నది ఒకటే పోస్టు. చయిర్మన్ 'రూల్సు' మనిషి. అడ్డదారికి ఆస్కారం యివ్వడు. అందువల్ల కామేశాన్ని వరిస్తుంది అది.

అయితే తిరిగి పాత కథే తనది. ప్రకటనలు – అప్లికేషన్ – యింటర్వ్యూ. హిమవంతరావుకి గుండెలు పిండినట్లయింది.

ఈసారి అలస్యమయితే మేనక తనకు దక్కదు. తనుద్యోగం సంపాదిస్తేనే మేనకని యిస్తానంటున్నాడు మామయ్య.

హిమవంతరావు బయట బోర్డ్‌కి అంటించిన లిస్ట్ చూశాడు. ముప్పయి తొమ్మిదో నెంబరు కామేశంది. నలభై తనది.

జాగ్రత్తగా ఆలోచించాడు!

ఇంటర్వ్యూ ఆలస్యంగా ప్రారంభమవుతుందని ప్రకటన వచ్చింది. నిరీక్షిస్తున్న అభ్యర్థులు విసుక్కున్నారు. చయిర్మన్ అందరికి కాఫీ, టిఫెన్లు ఏర్పాటు చేశాడు.

జవాను వీరయ్య అందిస్తున్నాడు. అతడి చేతిలోని కాఫీ కామేశం పై ఒలికింది. "వాటీజ్ దిస్?" కోపంగా అరచాడు కామేశం.

"దారిలో అడ్డంగా నిలచున్నావు. మీద పడింది. దానికి నేనేం చెయ్యను. అలా కళ్లెర్రజేస్తే భయపడిపోతానా?"

నువ్వు అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడం కామేశానికి తల కొట్టేసినట్లయింది. తిక్క రేగిపోయింది. "ఏం చేస్తే నీకు భయమేస్తుంది?"

"బెమ్మదేవుడికి కూడ భయపడను. నలభైయేళ్ల సర్వీసు వుంది. ఆఫీసర్లకే దడవలేదు. నువ్వెంత? నీలాంటి వాళ్లు లెక్కా? ఉద్యోగంకోసం తిరిగే నీకు పవురుషం పనికిరాదు. నా చేతిలో ఏం లేదనుకుంటున్నావ్? నీ జాతకం నా గుప్పెటలో వుంది."

వీరయ్య అలా వాగుతుండగా చెంప ఛెళ్ మంది. కామేశాన్ని చుట్టుప్రక్కల వారు పట్టుకోకపోతే, వీరయ్య కీ. శే. ...

అక్కడివారు సర్ది పంపారు.

వీరయ్య పోయి చయిర్మన్‌తో చెప్పాడు. చయిర్మన్ వచ్చి భోగట్టా చేశాడు. కొట్టావని కామేశం ఒప్పుకుని "నన్ను అవమానించాడు సార్! కావలిస్తే వీళ్లని అడగండి" చుట్టూరావున్న వారిని చూపించాడు!


చయిర్మన్ అడిగాడు వాళ్లని. తను కెందుకు వచ్చిన గొడవని వివరూ మాట్లాడ లేదు. తాము చూడలేదన్నారు.

"డిసిప్లిన్ లేని మనుషులంటే నాకు అసహ్యం. గెటవుట్. వాడు ఏదయినా అంటే మాకు రిపోర్టు చెయ్యాలి. అలగావాడిలా కొట్టేస్తావా?... శాంతం నేర్చుకో, బాగు పడతావు నువ్వు వెళ్ళచ్చు"

బతిమాలినా చయిర్మన్ ఒప్పుకోలేదు. మెరిట్ ప్రకారం ఆ వుద్యోగం హిమవంతరావుకే వచ్చింది. వీరయ్యని పిలిచి వంద యిచ్చాడు.

"చాలదు సార్. కావాలని అతడితో పోట్లాడి దెబ్బతిన్నాను. నేను దెబ్బకొట్టకపోతే అతడు చెయ్యి చేసుకొనునా? మీకుద్యోగం వచ్చునా? ఉపాయం మీరు చెప్పినా, చేసింది నేనేకదండీ...మరో వంద పడేయండి."


హిమవంతరావు ఇంటికిపోతూ "ఎంపీలు, మంత్రులే కాకుండా ప్యూన్లు కూడ ఉద్యోగం వేయించగలరు!" అనుకున్నాడు.



Join

Carona

STAMP COLLECTORS' CLUB



FREE

Easy Membership! Unique benefits!

Get details from your nearest
Carona Retail Shop or write to:

CARONA STAMP COLLECTORS' CLUB
17, 18, Saleh Ahmed Building,
Infantry Road, Bangalore 560 001.

Take advantage of this opportunity now.

Membership open to residents of Karnataka,
Kerala, Tamil Nadu and Andhra Pradesh States only.

CHAITRA-CS-188-8

కొయ్యబారిన పెళ్లి కూతురు !

మ్యూనిచ్‌లాలో 25 ఏళ్ల యువకుడు పెళ్లి చేసుకొని, శోభనం గదిలో కలయిక మీద తన నిశ్చితాభిప్రాయాన్ని బయటపెట్టేవరకూ పెళ్లికూతురు కొయ్యబారి, విడాకుల కోసం కోర్టుకు పోయిందట. ఇంతకూ అతను వివాహమనేది సహజీవనం కోసం, తోడు కోసం సంఘం ఏర్పాటు చేసినదనీ, దానికి లైంగిక, శారీరకానందాన్ని ముడి పెట్టడం తన కిష్టంలేదని, పండుగలకు, పబ్బాలకు తప్ప అది తనకు ప్రమేయం ఉండదనీ, వివాహం చేసుకున్నాకనే నిగ్రహ శక్తి, బ్రహ్మచర్యం పాటించాలనీ అతను తన భార్యకు మారిపోయాడట! దాంతో ఆ రతీదేవి ఎగిరి గంతేసి, ఐ డోంట్ వాంట్ దిస్ హస్బెండ్ అని కోర్టుకు పరుగెట్టిందట— కాదుమరి!

బింజలపై తోలుతీసి, మెత్తగా చేతితో ముద్దచేసి, దానిలో మెత్తని ఉప్పు, నూరిన మసాలా, పెండుద్రాక్ష యివన్నీ కలిపి నిమ్మకాయ సైజులో బాల్సు చేసుకుని పెట్టుకోవాలి. మైదా కొద్దిగా తీసుకుని ఉండలుగా చేసి పూరీలుగా వత్తుకొని దానిలో ఈ ముద్ద పెట్టి కప్పాలి. బ్రెడ్ పొడిలో పొర్లించి, కొంచెం వొక్క నూనెలో వేయించాలి. లేదా కజ్జికాయ సీటలో పూరి పెట్టి దానిలో తగిన కూర పెట్టి వొక్క నూనెలో వేయించుకోవచ్చు.

—పల్లి శ్రీ నాగరాజ్

ప్రశ్నావళి

టి. జి. ఆర్. — [illegible]

ఈ సమాజాన్ని చూస్తే అసహ్యం వేసి [illegible]. కారణం ఏమిటి అన్నయ్యా?

తప్పు తమ్ముడూ! ఈ సమాజంలో [illegible] కూడా ఉంటారు. [illegible] తయారు చేశాం [illegible] అసహ్యించుకోవడం [illegible]. ఈ [illegible] తీవ్ర [illegible] [illegible]. ఇది [illegible] [illegible]. [illegible] మీరో [illegible], జీవిత [illegible] [illegible]!

వి. వి. ఆర్. — [illegible]

అందరూ [illegible] ఉండటం [illegible] నా [illegible].

అలాగే [illegible] అంతా [illegible] ఉండటం [illegible] మీ [illegible]?

వి. కె. జి. ఆర్. — ఆదోని

ఒకరు నన్ను ఆరాధిస్తున్నారు.

ఒకరు నన్ను ప్రేమిస్తున్నారు.

ఒకరు నన్ను [illegible]. [illegible]?

[illegible] 'కాయ్' [illegible]. [illegible] ప్రేమ [illegible] ఉండి [illegible]!!

సి. వి. బి. — [illegible]

[illegible] మీ [illegible]?

[illegible]

ఆర్. జి. పి. ఆర్. — [illegible]

[illegible] స్త్రీని [illegible] స్త్రీ [illegible] [illegible] మీ [illegible] ఏమిటి? [illegible] ఏమిటి?

[illegible]!

జి. ఆర్. ఆర్. — [illegible]

నేను కోర్టులో మీ నేరం [illegible]?

[illegible] కోర్టులు [illegible]. నేను కాదే కోర్టు లేదు. ఆ [illegible]?

వి. వి. — [illegible]

ఒక అందమైన స్త్రీని ఇంకో స్త్రీ చూసి [illegible]! [illegible]?

అరె, ఇదివరకు [illegible]! [illegible] — [illegible]?

జె. కె. ఆర్. [illegible] — [illegible]

మీ [illegible] నా [illegible]. [illegible] మీ [illegible] మీ జీవితంలో [illegible]? [illegible] ఏమిటి [illegible] 'నిజం చెప్పు' [illegible]. [illegible] నా [illegible].

సి. వి. ఆర్. — [illegible]

మీరు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు కదా! నేను అలాగే చేసుకోవాలనుకుంటున్నాను. [illegible] ప్రేమించాలో [illegible]?

[illegible] ప్రేమించలేదు. అయినా [illegible]? — [illegible], ప్రేమించినా [illegible]. [illegible] 'పెళ్ళి చేసుకుంటాను' [illegible] చెప్పినా [illegible]! [illegible] ప్రేమించడం [illegible] ప్రతి క్షణం [illegible]. [illegible] చెప్తున్నాను. [illegible]

[illegible] స్త్రీగా [illegible]. ఏమిటి మీ [illegible]?

[illegible] స్త్రీగా [illegible]. స్త్రీ [illegible] ఏమిటి — [illegible]!

ఇ. పి. — [illegible]

మీ [illegible]. [illegible]?

[illegible]

సి. యు. — [illegible]

[illegible]?

[illegible] — [illegible]!

..పట్టును..గదయ్యా..పోలీసు.. క్యూ..లో నిలబడమంటే.. ఎలాం..

స్త్రీలకు
Q.. PLEASE

శంకర్

వారఫలం

13-6-1980 శుక్రవారం మొదలు
19-6-1980 గురువారం వరకు

మేషం :— గ్రహస్థితులలో మార్పులున్నాయి. అంటే మీకు ద్రవ్యాదాయంలో, పాత బాకీలు అందివచ్చే అవకాశాలు రావటంలో నూతన వ్యాపారానుకూలంలో, నూతన విషయాలు తెలిసికోవటంలో ఈవారం అనుకూలం. సభా పత్రికా గౌరవమూ ఉంటుంది. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులందు సర్వానుకూలం. కళారంగ ఖ్యాతి ఉంటుంది.

వృషభం:— మీరు వ్యాపారంచేసే వారైతే, బాగా సాగిపోతుంది. అధిక వ్యయానికి కూడా దారితీసేవారం. ముఖ్య బంధువులు ఇల్లుచేరుతారు. స్నేహితుల ప్రియులను ఒకకంట కనిపెట్టటం, వస్తువులు పోతాయేమో జాగ్రత్తపడటం ఈ వారంలో గమనించదగిన అంశాలు. ఉద్యోగస్తులకు ఏవిధమైన ఏమాత్రం ఉండరాదు. స్త్రీలకు: వారు చేసే వ్యాపార వృత్తులమూలాన, అప్రయత్న కళారంగావకాశాలవలన లాభమున్నది.

మిథునం:— బంధువులు ఇల్లు చేరతారు. మిత్ర సహాయమున్నది. అధికారులవలన మేలు జరిగే మార్గమున్నది. దైవకార్యాలు నెరవేరుతాయి. నూతన వస్తు సేకరణకలదు. ధనాదాయంగలవారం. అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు: వినోద కాలక్షేపాలలో పాల్గొనటం, కళారంగ ప్రగతి, ధనాదాయం చెప్పదగినవారం.

కర్కాటకం:—సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది. ముఖ్య వ్యక్తులను కలిసికోగలరు. మీ కార్యక్రమాలకు అంతరాయాలుండవు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు జారిపోతాయేమో చూచుకోండి. స్త్రీలకు : ఆరోగ్యలోపం కనిపిస్తుంది. మితి మీరిన ఖర్చులుండగలవు. మానసికంగా అంత బాగుండేవారంగాదు.

సింహం :— ప్రయోజనం గల పరిచయాలుండగలవు. సజ్జన సాంగత్యమువల్ల పలుమార్గాల కార్యసాధన గావించుకోగలుగుతారు. ద్రవ్యాదాయంలో లోపంరాదు. అధికారుల బెడద రాకుండా వ్యాపారం సాగించటం మంచిది. శ్రమకు తగిన ఆదాయం, అభివృద్ధి గలవారం. మిత్ర సహాయం కూడి రాగలదు. స్త్రీలకు :— కార్యభారం అధికం, వ్యయం కూడా అధికమనే చెప్పాలి. ఆందోళన కనిపించేదినం. జాగ్రత్తగా మెలగండి.

కన్య :— వ్యాపారాదాయమున్నది. అప్రయత్న ధనలబ్ధి కూడా గలదు. బంధువులతో భూములను గూర్చిన చర్చలుండగలవు. ప్రయాణానుకూలత కూడ సంభవించవచ్చు. ప్రయాణం సాగించండి, మంచిదే. అలవాటుగా మీరు చేసే వ్యాపారం, యథావిధిగా నెరవేర్చే ఉద్యోగంలో ఇబ్బందిరాదు. స్త్రీలకు: ఉద్యోగం, కళారంగంలో లాభం, సభా గౌరవం, రచనల మూలాన గౌరవం సంభవమయ్యేవారం. కృషి విడనాడకండి.

తుల :— అధికారులవలన జరుగవలసిన కార్యాలలో అనుకూలం. అప్రయత్నంగా ధనాదాయం గలదు. అనుకున్న వ్యవహారాలన్నీ అనుకూలంగా నెరవేరగలవు. వ్యాపారలాభంగలదు. వారాంతంలో ప్రయాణ సూచనగలదు. సాగించండి. అందువల్ల మూలాన వ్యాపార లాభమున్నది. మిత్రసహాయం లభిస్తుంది. స్త్రీలకు : వ్యవహారజయం, కోర్టు వ్యవహారాలుంటే, మీకు అనుకూలంగా తీర్పు, కళారంగంలో ప్రఖ్యాతి లభించేవారం.

వృశ్చికం:— శ్రమకు తగిన ఫలితమున్నది. జాయింటు వ్యాపారంకోసం కొందరు మిమ్ము కలిసికోవాలనుకుంటారు. మీ గ్రహస్థితికి, జాయింటు వ్యాపారం ఇప్పట్లో తగదు. పోయిన వస్తువులలో, ధనమో, తిరిగి చేజిక్కటం కూడా ఈ వారం సంభవమే. మర్యాదగల పరిచయాలుండగలవు. స్త్రీలకు : దూరబంధువుల రాక ఉద్యోగ వృత్తులలో అవకాశం, అధికవ్యయం సంభవమయ్యేవారం.


ధనుస్సు :— మీ ఆలోచనలు, ఈ వారంలో వ్యాపారంలో సత్ఫలితాల నివ్వగలవు. ప్రయత్నంలో లోపం చేయకండి. పదిమందిలో మీ ప్రతిష్ఠ హెచ్చుగల పరిస్థితులకు అనుకూలమైన గ్రహస్థితిగలవారం. అప్రయత్నంగా ఆశించిన ద్రవ్యానుకూలత సంభవించేవారం. స్త్రీలకు : వ్రతాల నెరవేరటం, ఉద్యోగంలో నూతనావకాశాల సంభవించటం, అధికారులవలన నెరవేరదగిన పనులు సుముఖంగా నెరవేరటం వారలక్షణం.

మకరం :— మీ ఆరోగ్యం బాగా చూచుకోవాలి. వయసుమీరిన స్త్రీ, పురుషులు ఇంకా జాగరూకత వహించాలి. రాశికి అష్టమంలో గల గ్రహాలు బాధాకరంగా ఉండగలవు. జపతపాలు, అవుషధ సేవవలన నివారణ కాగల వ్యాధులు సంక్రమించగలవు. చాలమందికి, అప్పటికప్పుడు సరిగా 'హాస్పిటల్' పాలు గావటమో, శస్త్ర చికిత్సయో జరుగవచ్చు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులలో ప్రశాంతత చిక్కుతుంది. స్వల్ప దాయంగలవారమే.

కుంభం :— చిత్రరంగంలో అనుభవం గలవారికి, వ్యాపారంచేసేవారికి, గాయకులకు, పత్రికా విలేఖరులకు, వైద్యాలయంలో పనిచేసేవారికి అనుకూలమైన ఫలితాలను ప్రసాదించగలవారం. బంధువులకిడి, వ్యయం చెప్పదగినవారం. విద్యార్థులు, ఉన్నత విద్యాభ్యాస ప్రయత్నాలకు, విదేశాలకు వెళ్ళదలచేవారికి అనుకూలవారం. స్త్రీలకు ముఖ్య వ్యవహారాలు బాగుంటాయి. గృహ కార్యానుకూలత, సంతానంవల్ల సుఖశాంతులుండగలవారం.

మీనం :— అధికంగా ద్రవ్యాదాయమున్నదని అత్యాశకు పోరాదు. మిత్రులతో, బంధువులతో సంభాషించే సమయంలో, ఆలోచించి మరీ జాగ్రత్తగా మాట్లాడాలి. రెండు మాటలతో, ఉద్యోగ వృత్తులేగాక, లోక వ్యవహారంలో కూడా మీకు అనుకూలత కల్గుతుంది. గృహ విస్తరణ కార్యకలాపాల్లో నిమగ్నులు కాగలరు. చాలమందికి క్రీడల్లో విజయ సిద్ధిగలదు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులు బాగుంటాయి. ఆరోగ్యలోపంలేదు. కించిత్తు ఆదాయం చెప్పదగినవారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ప్రపంచ తెలుగు మహాసభ :

దాదాపు 16 సంవత్సరాల కిందట ఒక వోరి యంటల్ కాన్ఫరెన్సులో తమిళ భాషా సాహిత్యాల అభివృద్ధికోసం తమిళ్ వళర్చి కళగం స్థాపించారు. దాని రెండవ మహాసభ మూడవ మహాసభ మద్రాసులో జరిగినప్పుడు కాకతాళీయంగా తొలిసారిగా డి. ఎం. కె. ప్రభుత్వం శ్రీ అణ్ణాదురై నాయకత్వాన ఏర్పడింది. తమిళ్ వళర్చి కళగం మహాసభను శ్రీ అణ్ణాదురై మంత్రివర్గం తన ప్రచారానికి వినియోగించుకొంది. బ్రహ్మాండంగా సభలను జరిపింది. ఆ సభలకు తరచు విద్వాంసులే వచ్చేవారు ప్రజాసామాన్యమూ చేరింది. తర్వాత మహాసభలు రెండు సంవత్సరాలకొక మారు వివిధ దేశాలలో జరిగాయి. ఆ ఆడంబరాలేమీ లేవు. రాజకీయాల కేమీ సంబంధం లేని విద్వాంసుల చేతిలో యథావిధిగా జరుగుతూనే ఉన్నాయి రెండేళ్లకొకసారి. ప్రత్యేక పరిశోధన సంచికలు వెలువరుస్తూనే ఉన్నాయి. పులిని చూచి నక్క వాత పెట్టుకొన్నదన్న సామెతగా మనమూ 1975లో ప్రపంచ తెలుగు మహాసభ జరిపాము. మరుసటి సమావేశం మలేసియాలో జరుగుతుందనీ ప్రకటించాము. అంతలోగా ప్రభుత్వాలు మారాయి. ప్రభుత్వాలు మారినా, మంచి పనులు పూర్వ ప్రభుత్వాలు చేసినవి, తర్వాతి ప్రభుత్వాలు కొనసాగించడం కనీసపు ధర్మం. కాని ఆ కనీసపు ధర్మం తెలుగు నాట కనిపించదు. తమిళనాడులో అలా కాదు. అక్కడి పాలకులకు ఎవరిని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసు. శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు విద్యా సంస్కరణ సంఘానికి డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియారును అధ్యక్షుడుగా నియమించారు. "ఆయన 'జస్టిస్' పార్టీవారు ఆయన అధ్యక్షుడేమిటి?" అని కాంగ్రెసోళ్ళంతా విరుచుకు పడ్డారు రాజగోపాలాచారిమీద. "హోరి! వెర్రి వాయనల్లారా, డాక్టరు లక్ష్మణస్వామి మొదలియార్ విశ్వ విఖ్యాత విద్యావేత్త. ఆయన వైద్య గ్రంథాలు ప్రపంచమంతటా పాఠ్యగ్రంథాలు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ వారిలో అంతటివారిని చూపండి. పార్టీ వారు కొంతమాత్రాన ప్రజాహితం చూడ వనుకోవద్దు" అని రాజగోపాలాచారి మందలించవలసి వచ్చింది. కాని, మనం కేవలం రాజకీయ దృష్టితోనే అన్నిటినీ చూస్తామనే అపవాదు ఉంది. అంతర్జాతీయ తెలుగు సంస్థ ఏర్పడింది కదా! దాని యాజమాన్యాన తెలుగు మహాసభలు సులభంగా జరుపవచ్చు. మహాసభల ఉద్దేశ్యం విదేశాలలోని తెలుగువారిలో చైతన్యం కలిగించడమే గనుక, విదేశాలలో జరుపడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఎక్కువ ఆడంబరాలే అవసరం లేదు. ఉత్తమ పరిశోధకులతో అపూర్వ విషయాలపై పరిశోధనపత్రాలు వ్రాయించడం, తెలుగు వారి సమైక్యానికి సూచనలు చేయడం, విదేశాలలోని తెలుగు వారు అక్కడి పౌరస్వానికి భంగం లేకుండా తెలుగుతనాన్ని కాపాడుకొనడానికి సూచనలివ్వడం మున్నగు వాటికి బ్రహ్మాండమైన ఏర్పాట్లేమీ అక్కరలేదు. వేలకొలది జనం ఇక్కడినుంచి వెళ్ళక్కరలేదు. ఆసక్తిగల వారు ఎక్కడ జరిగినా వెళ్తారు. వారికి, ఇప్పటి మహాసభలు ఇస్తున్నట్టు రైల్వే కన్సెషన్లు మొదలయినవి ఇవ్వవచ్చు. విదేశాలలో తెలుగు వారు, తమిళులు లాగ పెద్ద అధికారాలలో లేరు గనుక, పెద్ద ఖర్చులు భరించలేరు. కనుక నిరాడంబరంగా సభలు జరుపడం సముచితం.

అసమ్మతి వర్గీయులు :

నాయకుణ్ని ఎన్నుకోవడం, ఎన్నుకున్న మరునాటి దినం నుంచే నాయకుని కింద గోతులు తీయటం తెలుగు రాజకీయ సంప్రదాయం. ఇది అవిభక్త మద్రాసు కాలంనుంచి, కాంగ్రెస్‌లో తెలుగు వారు చేరినప్పటినుంచి ఉంది. డాక్టర్ పట్టాభి సీతారామయ్య ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులయ్యారు వెంటనే గాంధీజీకి పితూరీలు, ఆయన ఇట్లా, ఆయన అట్లా అని ప్రకాశం పంతులు ఉమ్మడి మద్రాసు లెజిస్లేచర్ పార్టీ నాయకులయ్యారు. మరుక్షణంనుంచే గోతులు తీయడం ఆరంభమయింది. గత చరిత్రలో ఇలాటి ఉదాహరణాలు ఎన్నో చెప్పవచ్చు. నేటి రాష్ట్ర పాలక పక్షంలోను ఇలాటి అసమ్మతులే వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి ప్రభుత్వ యంత్రాంగాన్ని, నిధులను స్వప్రయోజనాలకు, వ్యక్తిగత ప్రయోజనానికి దుర్వినియోగం చేస్తున్నారని అసమ్మతి వర్గీయులు ఆరోపిస్తూ, మే 14న అసమ్మతి వర్గం నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వివరాలిచ్చారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ ఖజానా నుంచి 45 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని, సి. బి. ఐ. దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు. ఈ విషయాలన్నీ శ్రీమతి ఇందిరా గాంధికి తెలియ చేసినందున తమను నానా యిబ్బందులు పెడుతున్నారనికూడా ఆయన ఆరోపించారు. ఈ ప్రచారం దాదాపు సంవత్సరంగా కొనసాగుతున్నది దీనికి అంతం ఎప్పుడో ఒకప్పుడు జరుగాలి. ఒకపార్టీలో ఇంతగా అసమ్మతి వర్గీయులు చెలరేగు

జీవిత విలువలు

యేసు క్రీస్తు ప్రభువు ఓ మారు ఒక ఉపమానాన్ని ప్రబోధించారు. [లూకా 12·16-21] ఓ ఊళ్లో సిరిసంపదలున్న ఒక కాపు ఉండేవాడు. ఆ సంవత్సరము అతడి పొలాలన్నీ బాగా పండుకొచ్చాయి. కుప్ప నూర్పిడుల కాలములో తాను చేరవేసుకొన్న బంగారు పంట తన కళ్లనే కొట్టొచ్చింది. అంత అపారమైన పంటా ద్రవ్యం అతడికి ఆనంద పారవశ్యం కలిగించింది. ఆ పంట పంతా నిలువ చేసుకోవడానికి పాత గాదెలను పడగొట్టి కొత్తవి కట్టించాడు. ధాన్యం అమ్మి సొమ్ము చేసుకున్నాడు. ఊళ్లో వాళ్లంతా అతని చాకచక్యానికి, సామర్థ్యానికి, ముందు చూపుకు, ఖ్యదా శీలానికి బహువిధాలుగా ప్రశంసలు వెలిబుచ్చారు. దాంతో అతడి ఆనందం మత్తుగా మారింది.

ఆ రాత్రి భోంచేశాక, విశ్రమించడానికి మంచం ఎక్కాడు. అంతవరకు జరిగిన విషయాల్ని మననం చేసుకుంటూ ఆత్మసంతృప్తికి వశుడయ్యాడు. చివరకు పొంగిపోతూ తనతో తాను యిలా చెప్పుకున్నాడు. "నా ప్రాణమా తిను, త్రాగు, బాగా సుఖించు. బహు సంవత్సరాలకు నీ సుఖభోగాల కోసం సరిపడినంత సామాగ్రి నీ కోసం నిల్వ చేశాను" అని చాలా కుతూహలంగా చెప్పుకున్నాడు. అదే సమయంలో అతడికో వాణి వినిపించింది. ఆ వాణి ఎవరిదో కాదు దేవుడే మాట్లాడాడు. మనతో మనం చెప్పుకొన్నది చివరిదాకా చెల్లుబాటు కాకపోవచ్చు గానీ దేవుడు చెప్పింది శిలాక్షరాలుగా నిలిచి పోతాయి. ఆ దివ్య వాణి "వెర్రివాడా! ఈ రాత్రే జీవిత యాత్ర ముగుస్తుంది. నీవు నీకోసం సంపాదించిందంతా యెవరికి యిచ్చి వెళ్తావు" అంది.

లోకమంతా అతడెంతో బుద్ధిమంతుడని భావిస్తుంటే, దేవుడు అతణ్ని, "బుద్ధిహీనుడా" అని పిలుస్తున్నాడు. మన గురించి ఎవరు ఏమనుకున్నా చివరికి నెరవేరేది, మిగిలేది దేవుని అభిప్రాయమే. ఈ కథలో యేసుస్వామి మూడు మహా సత్యాలు తెలియజేశాడు. అవి, ఏమంటే మొదటిదిగా— జీవిత విలువలకు సముచిత క్రమాన్ని నిర్దేశించుకోవాలి. ఏవి ప్రాముఖ్యమైనవి? ఏవి అతి ప్రాముఖ్యమైనవి? ఏవి అవసరమైనవి? ఇత్యాది విలువల క్రమం మనకు మనమే నిర్ణయించుకోవాలి. రెండవదిగా— ఐహిక జీవనానికి సిద్ధపడడం ఎంత ప్రశంసనీయమో ఆముష్మిక జీవితానికి సిద్ధపడడం అంతకంటే ప్రాముఖ్యం. కేవలం ఈ లోకం కోసమే బ్రతకడం ఆత్మ వంచన తప్ప మరేమీ కాదు. మూడవదిగా— మనకున్న సదుపాయాల్ని, వనరుల్ని, విధినిషేధాల్ని, ఎలా సాగుబడి చేసి అధిక ఫలసాయం పొందాలని కృషిచేస్తామో దానికి పది రెట్లుగా మన ఆధ్యాత్మిక క్షేత్రాన్ని సేద్యం చేసి, ఐహికాముష్మిక జీవితాల్లో పండిన పంటల్ని అనుభవిస్తూ రాబోయే ప్రపంచం కోసం సిద్ధపడడమే సాధించుకోవాల్సింది. పాపం! ఆ కాపు మహా ఆనందంతో మంచం ఎక్కాడేగాని, మళ్లీ నేలమీద తన కాలు మోపలేదు. విషాదం అంటే యిదే! అందుకే యేసు క్రీస్తు అన్నాడు గదా! "ఈ లోకంలో మీ కోసం ధనం కూర్చుకోవద్దు; ఇక్కడ దొంగో, చీడో, లేక తుప్పో ఈ ధనాన్ని నష్టం చేయవచ్చు. పరలోకంలో మీ ధనాన్ని సమకూర్చుకోండి. అక్కడ దొంగ గాని, చీడపురుగు గానీ, తుప్పుగానీ ఈ అమర సిరులను తాకలేవు." [మత్తయి 6:19-21] ఆ ధనం యేసు క్రీస్తే!

—ప్రియ శిష్య

తున్నప్పుడు పార్టీ అధిష్ఠాన వర్గం ఎలా సహిస్తున్నదో ఆశ్చర్యం! ఈ సందర్భంలో ఒక్క విషయం జ్ఞాపకం వస్తున్నది పార్టీలో ఐకమత్యం కూడా అగ్రనాయకులకు గిట్టదు వారే ముఠాలను ప్రోత్సహిస్తారు. తమ స్థిరతకోసం స్వాతంత్ర్యానికి ముందు బొంబాయి రాష్ట్రంలో బి. జి. ఖేర్ ప్రబలంగా ఉండేవారు. ఆయనను అదుపులో పెట్టడానికి నెహ్రూ పండితుడు శ్రీ మురార్జీ దేశాయిని [గుజరాతీ అనే కారణంగా] ఎన్నిక చేశారు. శ్రీ దేశాయి శ్రుతి మించి రాగాన పడే పరిస్థితిలో శ్రీ యశ్వంతరావ్ చవ్హానును దువ్వారు. అలాగే పంజాబు, యు. పి లలోను యిప్పటి అగ్రనాయకులు ఈ దృష్టితో చూడక ఇలాటి ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. లేదా, వారు కోరుతున్నట్టు దర్యాప్తు జరిపించి, ప్రజలలో కలుగుతున్న సందేహాలను తొలగించాలి. రావణ కాష్టంలా నిరంతరం మండేట్టు చేయరాదు

సంస్కృత విశ్వవిద్యాలయ[illegible] వశ్యకత :

సంస్కృత భాషదేశానికి ఎంతో అవసరం. ఆసంస్కృతంలో వివిధ సాంకేతిక శాస్త్ర విషయాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి పరచాలి. దీని కోసం సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయమని కేంద్రాన్ని కోరాము. రాష్ట్రంలో సంస్కృత భాషాభివృద్ధికి తిరుపతి దేవస్థానం, ప్రభుత్వం అన్ని విధాల తోడ్పడుతున్నది—అని ముఖ్య మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మే 1వ తేదీన రవీంద్రభారతిలో జరిగిన శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాలవార్షికోత్సవానికి అధ్యక్షత వహించినప్పుడు అన్నారు. తిరుపతి దేవస్థానం నిర్వాహక సంఘం చెయిర్మన్ శ్రీ ప్రవీణ కుమార్ స్వాగతం చెప్పారు. సుప్రసిద్ధ వేద విద్వాంసులు శ్రీ ఉప్పులూరిగణపతిశాస్త్రి తమ ప్రసంగంలో వేద వాఙ్మయ ప్రాధాన్యాన్ని, వేద ప్రచారావసరాన్ని వివరించారు. ఈ సందర్భంలో శ్రీ గణపతి శాస్త్రిని ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గొడవర్తి శ్రీరామమూర్తి కళాశాల అభ్యుదయాన్ని భావికార్యక్రమాన్ని వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు శ్రీ నూకల చిన సత్యనారాయణ, కుమారి శ్రీరంగం గోపాలరత్నం, సతి శ్రీరామమూర్తి పాట కచ్చేరి జరిగింది. ఆస్థాన విద్వాంసులు శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగం వాయించారు శ్రీరంగ భట్టర్ సంస్కృతంలో అశ్వత్థామ ఏకపాత్రాభినయం, తెలుగులో బాహుక ఏక పాత్రాభినయం చేశారు.

ఉపశ్రుతి :

"ప్రయాణం సుఖంగా సాగిందా?" అనడిగాము పూనా నగరానికి బ్రిడ్జి టోర్నమెంటుకు వెళ్ళి వచ్చిన సుప్రసిద్ధ క్రీడాకారుడు శ్రీ కె. వి. కృష్ణ మూర్తిని. "టూ ఫేర్స్, ఒన్‌బర్త్ అయితే ఎందుకు సుఖంగా ఉండదు?" అన్నాడు శ్రీ కృష్ణమూర్తి. "టూ ఫేర్స్‌ఒన్‌బర్త్ అంటే?" అన్నాను. "ఒకపేరేమో టికెట్టుకు రెండవదేమో బండిలో కూర్చోనిచ్చిన టికెట్ కలెక్టరుకు," అన్నాడు కృష్ణ మూర్తి. ●


అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత




ఇతర అన్ని డిటర్జెంట్ బార్లకంటె ఎంతో ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ ఆదానిచ్చేది మరియు సబ్బులకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది

నీలి రంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్.. మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్





బులుసు వేంకట రమణయ్య

వార్ధక్యం వచ్చినప్పుడు_

కాళిదాస మహాకవి రఘువంశంలో రఘువంశ రాజుల ఉత్తమ స్వభావాన్ని వర్ణిస్తూ ఒక శ్లోకం చెప్పాడు. అది—

శ్లో॥ శైశవే౽భ్యస్త విద్యానాం
యౌవనే విషయైషిణాం
వార్ధకే మునివృత్తీనాం
యోగేనాంతే తనుత్యజామ్॥

రఘువంశపు రాజులు చిన్నప్పుడు విద్యలు అభ్యసించేవారనీ, యౌవనంలో భోగాలు అనుభవించేవారనీ, ముసలితనంలో వైరాగ్యం పొంది, మునులవలె అడవులలో నివసించేవారనీ, అవసానంలో యోగం వల్ల దేహం విడిచేవారని దీని అభిప్రాయం.

ఇది ఉత్తముల పద్ధతి.


ఈ పద్ధతి రాజులకు మాత్రమే కాదు. అందరూ ఈ విధంగా ఉండవలసినదే! రాజులు ఈ విధంగా ఉంటె ప్రజలుకూడా వారి పద్ధతిని అనుసరిస్తారు. యథా రాజా తథా ప్రజాః— రాజు ఎలా నడుచుకుంటే ప్రజలూ అలాగే నడుచుకుంటారు. అందువల్లనే రాజు— అంటే అధికారి క్రిందివారికి అన్ని విధాలా మార్గదర్శకుడుగా ఉండవలసి ఉన్నదని మనం గ్రహించాలి. చిన్నప్పుడు విద్యను అభ్యసిస్తేనే పెద్దవాడయాక— ఆ విద్యవల్ల ధనాన్ని సంపాదించి సుఖంగా ఉండవచ్చును. వార్ధక్యం వచ్చి శక్తి క్షీణించినప్పుడు సంసార బాధ్యతలన్నీ విడిచి పెట్టి వైరాగ్యం పొందడం ధర్మం. ఈ విధంగా వయస్సుకు తగిన విధంగా నడుచుకోవాలి.

ముసలితనం రాగానే లౌకికాలను! కోరిక లన్నిటినీ విడిచి మోక్ష ప్రాప్తి ప్రయత్నం చెయ్యవలసి వుంటుంది.

"పునర్జన్మ జరాభ్యైవ
కోవిదః స్యాత్ వయఃక్షయే"

అంటే వయస్సు క్షీణించిన ముసలితనంలో పునర్జన్మ లేకుండా ఉండడానికీ, ముసలితనం వల్ల హృదయవ్యథ కలగకుండా ఉండడానికీ యత్నం చెయ్యాలని దీని అభిప్రాయం. అప్పుడు ఈశ్వరోపాసన చేస్తే జ్ఞానం కలిగి మమకార, అహంకారాలు నశించి పోతాయి. కొందరికి వయస్సు మళ్ళినకొద్దీ అహంకార మమకారాలు ఎక్కువ అవుతూ వుంటాయి. లోభ గుణం ఏర్పడి, ఏ ఖర్చు చెయ్యాలన్నా చెయ్యి వెనుకకు లాగుతుంది. దీని కంతకూ కారణం అజ్ఞానమే! శక్తి లేని ఆ కాలంలో జ్ఞాన సంపాదనకు భగవంతుని ధ్యానించడమే పరమౌషధం. ఏ విషయాన్నీ పట్టించుకోకుండా నిరంతరంగా ధ్యానంలో మునిగి ఉంటే మనస్సుకు శాంతి కలుగుతుంది. అది ముక్తికి సాధన మౌతుంది.





Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-8. Editor : S. Radhakrishna.

అమ్మో! మళ్లీవచ్చాడమ్మో వెన్నదొంగ





విజయ

పాశ్చ్యురైజ్ చేయబడిన

వెన్న

చూస్తే ఊరుకోరు!

భోజన సమయంలో వెన్న వాడేవారంతా ఇప్పుడు విజయ వెన్ననే మరీ మరీ కోరుకుంటున్నారు. ఇది పాశ్చ్యురైజ్ చేయబడింది. రుచిలో సాటి లేనిది. కమ్మని వాసనగలది. ఆరోగ్య పద్ధతులలో ప్యాక్ చేయబడింది. చూచినంతనే నోరూరించే విజయ వెన్నను ఒకసారి రుచి చూడండి.


నోరూర్చే రుచులరాశి

ఆంధ్రా డెయిరీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ

హైదరాబాదు-500 789





amc/apddc/80c